సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 29-8-2017



ఉప్పు రైతుకు ముప్పు

- జిల్లాలో నిలిచిన ఉప్పు తయారీ
- భారీగా పెరిగిన ఉత్పత్తి వ్యయం
- మరోవైపు కృష్ణపట్నం పోర్టు ఎఫెక్ట్
- మూడు ఫ్యాక్టరీలు విలీనం
- మిగిలింది ఇద్దరు మజ్దూర్లే

2 లో

టార్గెట్ రెడ్ స్మగ్లర్స్

- 45 రోజులు.. 17 కేసులు
- 84 మంది అరెస్ట్
- 20 టన్నుల ఎర్రచందనం సీజ్
- విలువ రూ.20 కోట్లు
- దాడులు కొనసాగుతున్నా వెనక్కి తగ్గని స్మగ్లర్లు



స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న నాటు తుపాకిని పరిశీలిస్తున్న ఎస్పీ రామకృష్ణ

ఎర్రచందనం స్మగ్లర్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అక్రమ రవాణా నియంత్రణ కోసం ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ బృందాలు సోమవారం మూడు మండలాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. రూ.కోటి విలువైన 1.1 టన్నుల ఎర్ర దుంగలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రత్యేక బృందాలు జిల్లాలోని అటవీ ప్రాంతం.. దానికి ఆనుకుని ఉన్న మండలాలపై డేగ కన్ను వేశాయి. 45 రోజులుగా ఎక్కడికక్కడ దాడులు చేస్తూ పెద్దమొత్తంలో చందనం దుంగలను స్వాధీనం చేసుకుంటున్నాయి. వరుస దాడులు కొనసాగుతున్నా ఎక్కడా ఎర్ర దందా ఆగటం లేదు. పాత్రధారులు పోలీసులకు చిక్కుతున్నా.. సూత్రధారులు మాత్రం దొరకడం లేదు.

నెల్లూరు సిటీ :

ఎర్ర చందనం అక్రమ రవాణా నియంత్రణ కార్యక్రమం కొనసాగుతోంది. జిల్లా ఎస్పీగా పీహెచ్‌డీ రామకృష్ణ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే దిశగా ముందుకు వెళుతున్నారు. గత నెల 13న నలుగురు అంతర్జాతీయ స్మగ్లర్లను అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఎస్పీ రామకృష్ణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఓసీడీ టీపీ విఠలేశ్వరరావును ఇన్‌చార్జిగా నియమించి.. కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. గడచిన 45 రోజుల్లో ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకుని ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి 84మందిని అరెస్ట్ చేశారు. వీరిలో

- మిగతా 2లో..

ఉచితం మాటున అనుచితం



ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

- హద్దులు దాటుతున్న ఇసుక దందా
- అధికార పార్టీ నాయకుల అండతో రవాణా
- ట్రాక్టర్ ఇసుక ధర రూ.1,200 నుంచి రూ.1,500
- నేతల జేబుల్లోకి నెలకు రూ.37.80 లక్షలు

2 లో

98 ఏళ్ల వృద్ధురాలిపై లైంగిక దాడి

మద్యం మత్తులో 28 ఏళ్ల యువకుడి ఘాతుకం

3 లో

ఉచితం మాటున అనుచితం

నెల్లూరు (సెంట్రల్) : ఉచితం మాటున ఇసుక అక్రమ దందా యథేచ్ఛగా సాగుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ఇసుకను ట్రాక్టర్లలో సరిహద్దులు దాటించేస్తున్నారు. అధికార పార్టీ అండతో కొందరు నేతలు తడ, సూళ్లూరుపేట ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. స్థానికంగా నిర్మించే కట్టడాలకు మాత్రమే ఉచిత ఇసుకను వినియోగించాలనే నిబంధనను అడ్డం పెట్టుకుని పొరుగు రాష్ట్రాలకూ తరలించుకుపోతున్నారు.

పట్టించుకోని యంత్రాంగం

సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లోని కాళంగి నది, పాముల కాలువ నుంచి ఇబ్బడిముబ్బడిగా ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. దీనివల్ల రీచ్‌లు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని అరికట్టాలని బాధిత గ్రామాల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. తడ ప్రాంతం తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దు కావడంతో అధికారుల సహాయంతో ఆ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్నారు. వెండ్లూరు చెరువు, పడమటి పల్లెల నుంచి రవాణా సాగుతోంది. ఎన్‌ఎం కండ్రిక, నెల్లటూరు, వడ్డకండ్రిగ, తాగేలి మీదుగా తమిళనాడుకు చేరవేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో తనిఖీలు చేయాల్సిన అధికారులు నెలవారీ మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోవడం లేదు. ఇదంతా అధికార పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీల సభ్యుల కనుసన్నల్లోనే జరుగుతోంది. నెల్లూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో కట్టడాలకు అవసరమైన ఇసుక తరలింపుపై కొందరు అధికారులు ఆంక్షలు పెట్టి హింసిస్తున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి. అక్రమ రవాణా చేసేచోట వదిలేసి స్థానికంగా తరలించేచోట దాడుల పేరుతో హింసించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

జీపీఎస్ ఎక్కడ!

జిల్లాలో 28 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వాటిద్వారా నిత్యం ఒక ట్రాక్టర్ మూడు ట్రిప్పులు వేసుకున్నా.. రోజుకు 84 ట్రిప్పుల ఇసుక తరలిపోతోంది. ట్రిప్పుకు రూ.1,500 అనుకున్నా.. రోజుకు రూ.1.26 లక్షలు అంటే నెలకు రూ.37.80 లక్షలు విలువ చేసే ఇసుక రవాణా అవుతోంది. రోజుకు మూడు ట్రిప్పులు కంటే ఎక్కువగా ఇసుక తరలిస్తున్న రీచ్‌లు అనేకం ఉన్నాయి. ఇసుకను సరిహద్దులు దాటకుండా అడ్డుకునేందుకు ఇసుక తరలించే ప్రతి ట్రాక్టర్‌కు జీపీఎస్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలనే నిబంధన ఉంది. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో దీనికి మంగళం పాడారు. ఇసుక రీచ్‌ల వద్ద పంచాయతీ కార్యదర్శులను ప్రత్యేక నిఘా అధికారులుగా నియమించినా నాయకుల ఒత్తిళ్లతో వారు కూడా చూసీచూడనట్టు వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉప్పు రైతుకు ముప్పు


శిథిలమైన బ్రిటిష్ కాలం నాటి ఉప్పు ఫ్యాక్టరీ కార్యాలయం

ముత్తుకూరు :

జిల్లాలో ఉప్పు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ఖర్చులు పెరిగిపోవడంతో తయారీ కష్టతరంగా మారింది. మరోవైపు కృష్ణపట్నం పోర్టునుంచి దుమ్ము, ధూళి ఎగసిపడటంతో నాణ్యమైన ఉప్పు తయారు కావడం లేదు. ఫలితంగా జిల్లాలో తీరం వెంబడి ఉండే మడులన్నీ ఉప్పు సాగులేక బీడుపడ్డాయి. దీంతో ముత్తుకూరు మండలం గోపాలపురంలోని 1870 నాటి ఉప్పు ఫ్యాక్టరీ మూతపడింది. జిల్లాలో 770 మడుల్లో ఉప్పు ఉత్పత్తి అయ్యేది. ప్రస్తుతం అవన్నీ మురుగు గుంతలుగా, బీడు భూములుగా మారాయి. వీటిపై ఆధారపడి జీవించిన వేలాది రైతు, కార్మిక కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. గోపాలపురంలోని ఫ్యాక్టరీలో డిప్యూటీ సాల్ట్ సూపరింటెండెంట్‌తోపాటు 40 మందికి పైగా సాల్ట్ ఇన్‌స్పెక్టర్లు, మజ్దూర్లు, నట్టు కూలీలు పని చేసేవారు. ఇప్పుడు కేవలం ఇద్దరు ప్లాట్‌ఫామ్ మజ్దూర్లు మాత్రమే మిగిలారు.

అంతరించిన వైభవం

2012 సంవత్సరం నాటికి జిల్లాలో 450కి పైగా ఎకరాల్లో ఏటా 15 వేల టన్నుల ఉప్పు ఉత్పత్తి అయ్యేది. అయోడైజ్డ్ ఉప్పు ప్యాకెట్లు మార్కెట్‌లోకి రావడంతో తీరంలోని మడుల్లో తయారయ్యే కళ్లు ఉప్పు (క్రిస్టల్ సాల్ట్) కేవలం పరిశ్రమల్లో వినియోగానికే పరిమితమైంది. దీనికి తోడు కృష్ణపట్నం పోర్టు నుంచి ఎగసిపడే దుమ్ము, ధూళి వల్ల కయ్యలు కలుషితమై ఇక్కడ తయారయ్యే ఉప్పు నాణ్యతను దెబ్బ తింటోంది. మరోవైపు ఉత్పత్తి వ్యయం భారీగా పెరగడం.. అమ్మకం ధరలు ఆశాజనకంగా లేకపోవడం కూడా ఉప్పు పరిశ్రమకు శరాఘాతంలా తగిలాయి. ఫలితంగాగోపాలపురం సాల్ట్ కార్యాలయం మూతపడింది. ఇక్కడ నిల్వ చేసిన ఉప్పు రాశులు మట్టి కొట్టుకుపోయాయి. ప్రస్తుతం ఉప్పు మడులు సాగులేక ముళ్లచెట్లు మొలిచి చిట్టడివిలా తయారయ్యాయి.

పరిహారం ఏదీ !

జిల్లాలో తరతరాలుగా ఉప్పు ఉత్పత్తి చేసిన వారు క్రమంగా తగ్గుతూ వచ్చారు. 2012 నాటికి 110 మంది లైసెన్సీలు ఉండగా.. చివరకు వారు సైతం సాగును వదిలిపెట్టారు. సాల్ట్ ఫ్యాక్టరీ నుంచి వారికి నేటికీ పరిహారం అందలేదు. ఆ సొమ్ము కోసం కాళ్లరిగేలా తిరిగి కొందరు ఇప్పటికే కాలం చేశారు. మిగిలిన రైతులు చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టుగా చెదిరిపోయారు. ఏళ్ల తరబడి ఉప్పు పరిశ్రమను నమ్ముకున్న 2 వేల కార్మిక కుటుంబాలు సైతం పూర్తిగా ఉపాధి కోల్పోయాయి. వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు. దీంతో వారంతా దీనావస్థకు చేరారు.

మూడు ఫ్యాక్టరీల విలీనం

కేంద్ర ప్రభుత్వ పరిధిలో నడిచే సాల్ట్ డిపార్ట్‌మెంట్‌ను ఎత్తివేయడంతో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులంతా ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం చెన్నై రీజియన్ పరిధిలో ఉన్న ప్రకాశం జిల్లాలోని ఊళ్లపాళెం (సింగరాయకొండ) ఫ్యాక్టరీని, నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని గోపాలపురం ఫ్యాక్టరీని అల్లూరు మండలంలోని ఇస్కపల్లి ఫ్యాక్టరీలో విలీనం చేశారు. ఈ మూడు ఫ్యాక్టరీలకు ఒకే అధికారిగా సాల్ట్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావును నియమించారు.


మట్టికొట్టుకుపోయిన ఉప్పు నిల్వలు

టార్గెట్ రెడ్ స్మగ్లర్స్

▶ మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ స్మగర్లు ఓయూ పుషూ (చైనా), నేపాల్‌కు చెందిన సోనమ్ టోప్ జ్యాల్, రితు పాండే, టిబెట్‌కు చెందిన టెంపా ఉన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు వరుస దాడులు కొనసాగిస్తున్నా.. జిల్లాలో ఏదో ఒక మూలనుంచి స్మగ్లర్లు తమ పని తాము చేసుకుపోతున్నారు.

అటవీ శాఖ తీరుపై విమర్శలు

జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్ల నరికివేత, అక్రమ రవాణాను నిరోధించాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉంది. ఆ శాఖలోని కొందరు అధికారులు, సిబ్బంది ఎర్రస్మగ్లర్లకు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పోలీసు శాఖ ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా.. అటవీ శాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో స్మగ్లర్లు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

తాజాగా 21 మంది అరెస్ట్

జిల్లాలోని రాపూరు, కలువాయి, అనంతసాగరం మండలాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలు సోమవారం మెరుపు దాడులు నిర్వహించి 21 మందిని అరెస్ట్ చేశాయి. వారినుంచి రూ.కోటి విలువైన 64 ఎర్రచందనం దుంగలు (1.1 టన్నులు), 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారివద్ద రెండు నాటు తుపాకులు సైతం లభ్యమయ్యాయి. అరెస్టైన వారిలో


స్వాధీనం చేసుకున్న ఎర్ర దుంగలను పరిశీలిస్తున్న ఎస్పీ రామకృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి విఠలేశ్వరరావు

రాపూరు మండలానికి చెందిన 10 మంది, కలువాయి మండలానికి చెందిన ఆరుగురు, అనంతసాగరం మండలానికి చెందిన ఐదుగురు ఉన్నారు. రాపూరు మండలంలో పట్టుబడ్డ వారిలో పంగిలి గ్రామానికి చెందిన సంగటి సుబ్బయ్య, దాడినేని సుబ్బయ్య, కరీమ్ నరసింహులు, సంగటి ప్రతాప్, ప్రకాశం జిల్లా కొమరోలు మండలానికి చెందిన మేకల కోటేశ్వరరావు, కనగిరి పెద్ద నారాయణ, జెర్కిపోతు శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా సీఎస్ పురానికి చెందిన పల్లిపల్లి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రామకృష్ణ, బట్టు నాగయ్య ఉన్నారు. వీరినుంచి 578 కేజీల బరువైన 23 ఎర్రచందనం దుంగలు, రెండు నాటు తుపాకులు, ఒక ట్రాక్టర్, ఆటో, నాలుగు బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు, రూ.2,030 నగదు స్వాధీనం చేసుకున్నారు. కలువాయిలో రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన తిరుపతి పెంచలస్వామి, గుర్రాల వెంకటేశ్వర్లు, సంగటి మహేంద్ర, వల్లెపు వెంకటేశ్వర్లు, చల్లా నాగేశ్వరరావు, రాపూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన పోతుల వెంకయ్య పట్టుబడగా.. వారినుంచి 371 కేజీల బరువైన 20 ఎర్రచందనం దుంగలు, ఒక ట్రాక్టర్, రెండు బైక్‌లు, ఒక సెల్‌ఫోన్, రూ.1,600 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతసాగరం మండలంలో రాపూరు మండలం లక్ష్మీపురానికి చెందిన మన్నూరు బాబునాయుడు, మంగళపూరి వెంకటేష్, సర్వేపల్లి శివ, రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన పుజారి చంద్రయ్య, రాపూరు మండలం కలుజుగుంట గ్రామానికి చెందిన టంగుటూరు పద్మనాభాచారి పట్టుబడ్డారు. వారినుంచి 131 కేజీల బరువైన 21 ఎర్ర చందనం దుంగలు, ఇండికా కారు, బైక్, మూడు సెల్‌ఫోన్లు రూ.1,400 నగదు స్వాధీనం చేసుకున్నారు.

మూడు దశాబ్దాలుగా ఇదే వృత్తి

దాడిలో పట్టుబడ్డ రాపూరు మండలం పంగిలికి చెందిన దాదినేని సుబ్బయ్య, సంగటి సుబ్బయ్య 30 ఏళ్లుగా ఎర్రచందనం అక్రమ రవాణానే వృత్తిగా చేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్నారు. చెన్నై, బెంగళూరు ప్రాంతాలకు చెందిన కొనుగోలుదారులకు కొన్ని వందలసార్లు ఎర్రచందనం దుంగలు రవాణా చేశారు. సంగటి సుబ్బయ్యపై ఇప్పటివరకు ఏడు పోలీసు కేసులు, 8 అటవీ శాఖ కేసులు ఉన్నాయి. దాదినేని సుబ్బయ్యపై ఆరు పోలీసు కేసులు, ఆరు అటవీ శాఖ కేసులు నమోదయ్యాయి. గతంలో సంగటి సుబ్బయ్య ఎర్రచందనం లోడుతో పట్టుబడిన సమయంలో అటవీ శాఖ అధికారిని గాయపరిచి పారిపోయాడు. అప్పట్లో అతనిపై కేసు నమోదైంది. పోలీసులు, అటవీ శాఖ అధికారులు ఆకస్మిక దాడులకు దిగిన సందర్భంలో వీరు ఎదురు దాడి చేసేందుకు నాటు తుపాకులు వినియోగిస్తున్నారు.

రాళ్ల దాడితో తప్పించుకున్నారు

సోమవారం తనిఖీలకు వెళ్లిన టాస్క్‌ఫోర్స్ బృందాలపై అక్రమ రవాణాదారులు రాళ్లతో దాడి చేశారు. వారిలో కొందరు పోలీసులకు పట్టుపడగా, మరికొందరు పరారయ్యారు. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలావుండగా.. ఎర్ర స్మగ్లర్లను పట్టుకోవడంలో తెగువ ప్రదర్శించిన వెంకటగిరి, ఆత్మకూరు సర్కిల్ ఎస్సైలు, సిబ్బందితోపాటు టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఎస్పీ అభినందించారు.


ఎస్‌బీబీఐ గన్

స్మగర్ల వద్ద ఎస్‌బీబీఐ తుపాకులు

ఎర్ర చందనం స్మగ్లర్లు తుపాకులను సైతం వినియోగించడం పరిపాటిగా మారింది. సోమవారం నాటి దాడుల్లో రెండు ఎస్‌బీబీఐ (సింగిల్ బ్యారల్ బ్రీచ్ లోడింగ్) తుపాకులు లభ్యమయ్యాయి. ఈ తరహా తుపాకులు 15వ శతాబ్దం నుంచే లండన్‌లో వినియోగంలో ఉన్నాయి. మన దేశానికి మాత్రం 1901 నుంచి 1904 మధ్య ప్రవేశించాయి. 1904 సెప్టెంబర్ 20న ఇషాపూర్‌లోని ఈస్ట్ ఇండియా కంపెనీ వీటి తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ప్రస్తుతం ఈ తరహా తుపాకులు 26, 30, 32, 34, 36 అంగుళాల పొడవున ఉంటున్నాయి. స్మగ్లర్ల వద్ద లభ్యమైన తుపాకులు 32 అంగుళాల పొడవున్నాయి. ఇది ఒక్కొక్కటి 3 కేజీల బరువు ఉంది. ప్రస్తుతం ఇవి బిహార్, ఒడిశా రాష్ట్రాల్లో తయారవుతున్నట్టు సమాచారం. దీని విలువ రూ.30 వేల వరకు ఉంటుందని అంచనా.

సూళ్లూరుపేటలో దొంగల బీభత్సం

సూళ్లూరుపేట: పట్టణంలోని సాయినగర్, రాఘవయ్యపేటల్లో తాళాలు వేసి ఉన్న మూడు ఇళ్లల్లో ఆదివారం అర్ధరాత్రి చోరీలు జరిగాయి. వినాయక చవితి సందర్భంగా వరుసగా సెలవులు రావడంతో పలువురు ఉద్యోగులు ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు మూడిళ్లల్లో చోరీకి పాల్పడి నగదు, బంగారు ఆభరణాలు అపహరించారని పోలీసులు చెబుతున్నారు. అయితే చోరీ ఎంతమేర జరిగిందనే దానిపై స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. ఆవుల దస్తగిరి అనే వ్యక్తి బీఎస్ఎఫ్ జవాన్‌గా చేసి ప్రస్తుతం శ్రీసిటీలో ఉద్యోగం చేస్తూ సాయినగర్‌లో కాపురం ఉంటున్నారు. పండగ సందర్భగా ఈయన ఇంటికి తాళం వేసి సొంతవూరైన మన్నారుపోలూరుకు వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని దొంగలు తాళాలు పగులగొట్టి బీరువాల్లో డబుల్ బుల్లెట్ బ్యారల్ గన్‌కు చెందిన పది తూటాల్లో ఒక తూటాను తీసుకెళ్లారు. ఇంట్లో ఏమీ లేకపోవడంతో తూటా మాత్రం తీసుకెళ్లారు. ఆ పక్కనే ఉన్న బోరెడ్డి వెంకటనారాయణరెడ్డి శ్రీసిటీలోని ఐసీఐసీఐ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈయన కూడా ఇంటికి తాళం వేసి, తెనాలి వెళ్లారు. కాగా దస్తగిరి ఇంటిలో జరిగిన చోరీని చూడడానికి వెళ్లిన పోలీసులు వెంకటనారాయణరెడ్డి ఇంటిలో కూడా చోరీ జరిగినట్టు గుర్తించి, ఆయనకు సమాచారం అందించారు. దీంతో బాధితుడు సాయంత్రానికి ఇంటికి చేరుకుని 3 సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. అలాగే పట్టణంలోని రాఘవయ్యపేటలో నివసించే పఠాన్ తసీనా భాను ఆదివారం రాత్రి తన ఇంటికి తాళం వేసి పక్కింట్లో పడుకుంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా దొంగలు తాళం పగులగొట్టి బీరువాల్లో ఉన్న రూ.25 వేలు నగదు అపహరించుకుపోయినట్లు గుర్తించింది. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మూడు ఇళ్లను పరిశీలించిన ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి వెంటనే నెల్లూరు నుంచి నిపుణులను రప్పించి, వేలిముద్రలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



సాయినగర్‌లో చోరీ జరిగిన దస్తగిరి ఇంట్లో చెల్లాచెదురుగా పడి ఉన్న దుస్తులు



వేలిముద్రలను సేకరిస్తున్న నిపుణుల బృందం

98 ఏళ్ల వృద్ధురాలిపై లైంగిక దాడి

- మద్యం మత్తులో 22 ఏళ్ల యువకుడి నిర్వాకం

నెల్లూరు సిటీ: సమాజం సిగ్గుపడే ఘటన నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. మద్యం సేవించిన 22 ఏళ్ల యువకుడు 98 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారానికి ఒడిగట్టాడు. పోలీసుల కథనం ప్రకారం నగరంలోని పొర్లుకట్టలో నివాసం ఉంటున్న 98 ఏళ్ల వృద్ధురాలు ఆరోగ్యం క్షీణించడంతో తన పెద్ద కుమార్తె వద్ద ఉంటోంది. మంచానికే పరిమితమైన ఆమెపై అదే ప్రాంతానికి చెందిన వేలూరు గుణ (22) అనే యువకుడు ఆదివారం రాత్రి అత్యాచారం జరిపాడు. టపాసులు తయారు చేసే ఆ యువకుడు ఆదివారం రాత్రి స్నేహితులతో కలిసి మద్యం సేవించి వచ్చి ఈ దారుణానికి ఒడిగట్టాడు. ఈ విషయం బయటకు చెబితే పెన్నా నదిలో పడేస్తానని ఆ వృద్ధురాలిని హెచ్చరించాడు. బాధితురాలికి తీవ్ర రక్తస్రావం కావడంతో వృద్ధురాలిని ఆమె కుమార్తె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మూడో నగర ఎస్సై వెంకటేశ్వర రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెడలోని గొలుసు అపహరణ

తడ(సూళ్లూరుపేట): ఇంటి వరండాలో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు లాక్కెళ్లిన ఘటన ఆదివారం రాత్రి అక్కంపేటలో జరిగింది. అక్కంపేట బస్టాండు సమీపంలో జాతీయ రహదారి పక్కన నివశించే కోళూరు కాంతమ్మ(80) ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు ఆమెకు ఇంటి బయట వరండాలో పడక ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఆమెకు స్నానం చేయిస్తుండగా మెడలో గొలుసు లేని విషయాన్ని గుర్తించారు. ఆమెకు తోడుగా కుటుంబ సభ్యులందరూ ఉన్నప్పటికీ గొలుసు చోరీకి గురవడం విశేషం.

పట్టపగలే బైక్ చోరీ

తడ(సూళ్లూరుపేట): తడలో మండలంలో దొంగలు మరీ బరితెగిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దొంగతనాలు సాగిస్తున్నారు. తాజాగా తడకండ్రిగ పంచాయతీలోని, సిండికేట్ బ్యాంక్ సమీపంలో ఇంటి ముందు ఉంచిన బైక్‌ను సోమవారం మధ్యాహ్నం అపహరించుకు వెళ్లారు. తడకండ్రిగ మాజీ సర్పంచ్ కుమారుడు మోహన్ సోమవారం బజారులో పని ముగించుకుని, మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి తన సీబీజెడ్ బైక్‌ను వరండాలో పార్క్ చేశారు. భోజనం అనంతరం బయటకు వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లంచం కేసులో ఏడీఈకి మూడేళ్ల జైలు

నెల్లూరు(లీగల్): విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు లంచం తీసుకున్న కేసులో నేరం రుజువుకావడంతో ప్రకాశం జిల్లా ఎర్రగొండపాళెం మండలం ఆంధ్రప్రదేశ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో అప్పటి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేసిన నిందితుడు సుగ్గ శ్రీనివాసులురెడ్డికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు ఎర్రగొండపాళెం మండలం గుర్రపుసాలకు చెందిన మందా ఇస్సాక్‌కు ఆ గ్రామంలో 4.1 ఎకరాల భూమి ఉంది. అందులో పత్తి పడించుకునేందుకు 3 బోర్లు వేయించుకుని, మోటార్లు బిగించాడు. 2013 జూన్, జూలై, ఆగస్టులో ఒక్కో బోరుకు రూ.25 చెల్లించి ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఎర్రగొండపాళెం మండలం ఆంధ్రప్రదేశ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో దరఖాస్తు చేశాడు. ఈ దరఖాస్తును సుగ్గ శ్రీనివాసులురెడ్డి పరిశీలించి రూ.1.7 లక్షల ఎస్టిమేషన్ వేశారు. అనంతరం వీటి ఏర్పాటుకు రూ.20 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అందుకు బాధితుడు అంత ఇవ్వలేనని రూ.13 వేలకు ఒప్పందం కుదుర్చుకుని, 6-11-2014న రూ.5 వేలు ఇచ్చి మిగతా తర్వాత చెల్లిస్తానన్నాడు. అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేని అతను 22-11-2014న ఒంగోలు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు 24-11-2014 సబ్‌స్టేషన్‌లో బాధితుని వద్ద నుంచి రూ.8 వేలు లంచం తీసుకుంటుండగా శ్రీనివాసులురెడ్డిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు. కాగా కోర్టులో నేరం రుజువుకావడంతో నిందితునికి జరిమానా, శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ప్రత్యేక పీపీ వెంకటసుబ్బయ్య కేసు వాదించారు.

మాటా మాటా పెరగడమే కారణమా!

గూడూరు: పట్టణంలో జరిగిన దారుణ హత్య ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఊటుగా మద్యం సేవించి నాగరాజే, నారాయణను హత్య చేసి పారిపోయినట్లు తెలుస్తోంది. గూడూరు పట్టణంలోని జనార్ధన్‌రెడ్డి కాలనీలో నివసిస్తున్న గోవిందు నారాయణ(38) ఈ నెల 22న శాంతినగర్ అండర్‌బ్రిడ్జి కూడలి సమీపంలో గాయత్రి లైనింగ్ వర్క్స్ దుకాణంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. కాగా దుకాణంలో పనిచేసే వెంకటగిరికి చెందిన నాగరాజుపై మృతుని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఆ కోణంలో విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో నాగరాజు భార్యను అదుపులోకి తీసుకుని విచారించగా అతని ఆచూకీ తెలిసినట్లు సమాచారం. కాగా నిందుతుడు దొరకడంతో హత్యకు సంబంధించిన చిక్కుముడి వీడినట్లు తెలుస్తోంది. దుకాణం వద్ద ఇద్దరూ ఊటుగా మద్యం సేవించి, గొడవ పడ్డారని, ఈ క్రమంలో అక్కడే ఉన్న కత్తిని నారాయణ తీసుకోగా మరో కత్తిని తీసుకున్న నాగరాజు అతడ్ని హత్య చేసి పారిపోయినట్లు తెలియవచ్చింది.

అత్యాచారయత్నంపై కేసు నమోదు

మనుబోలు(సర్వేపల్లి): ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సుబ్బారావు సోమవారం తెలిపారు. మండలంలోని మడమనూరు వడ్డిపాళెంకు చెందిన ఓ మహిళ ఆదివారం రాత్రి ఒంటరిగా ఇంట్లో ఉండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన గుంజి అశోక్ అనే వ్యక్తి లోపలికి చొరబడి అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆ మహిళ పెద్దగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి, అశోక్‌ను మందలించి పంపేశారు. కాగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

డెంగీతో చిన్నారి మృతి

చిల్లకూరు(గూడూరు): మండలంలోని చింతవరంలో సోమవారం ఓ చిన్నారి డెంగీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన వజ్రాల శికుమార్, రేవతి దంపతుల రెండో కుమార్తె భావన(7) గత 5 రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. ఈ క్రమంలో చిన్నారిని నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఉంచి చేయించారు. ఈ క్రమంలో జ్వరం తీవ్రం కావడంతో సోమవారం చిన్నారి మృతి చెందింది. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న బిడ్డ మృతిచెందడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

పరస్పర ఘర్షణపై కేసులు నమోదు

ముత్తుకూరు: పొలంలో ప్రవేశించిన పశువులను తరిమే క్రమంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగి ఘటనపై సోమవారం రెండు కేసులు నమోదయ్యాయి. మండలంలోని సుబ్బారెడ్డిపాళెం సమీపంలో మక్బూల్‌బాషా అనే వ్యక్తి ఓ రైతుకు చెందిన పొలంలో కాపలాగా ఉన్నాడు. కాగా గాదెలవాగుకు చెందిన శ్రీనివాసులు పశువులను అదే ప్రాంతంలో మేతకు వదిలి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో పశువులు పొలంలోకి ప్రవేశించడంతో మక్బూల్‌బాషా వాటిని తరిమేశాడు. దీంతో ఆగ్రహించిన శ్రీనివాసులు ఓ కర్రతో బాషాను కొట్టాడు. బాషా కూడా అదే కర్రతో తిరిగి శ్రీనివాసులును గాయపరిచాడు. చికిత్స అనంతరం ఇద్దరూ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా రెండు కేసులనూ నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మృతదేహాలకు పోస్టుమార్టం

తడ(సూళ్లూరుపేట): వినాయక నిమజ్జనం సందర్భంగా మండలంలోని అండగుండాలలో ఆదివారం విద్యుత్ ప్రమాదంలో మరణించిన యువ ఇంజనీర్లు పిచ్చుక యువక్రిష్ణ, పిచ్చుక శ్రీనివాసులు మృతదేహాలకు సోమవారం సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం తడ ఎస్సై దాసరి వెంకటేశ్వరరావు మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గ్రామానికి పెద్ద ఎత్తున చేరుకున్న ఇరు కుటుంబాల బంధువులు, మిత్రుల సమక్షంలో వారికి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా ఇదే ప్రమాదంలో గాయపడ్డ పి.జయకృష్ణ పరిస్థితి మెరుగవడంతో గ్రామానికి తీసుకురాగా గుత్తి వినోద్ పరిస్థితి ఇంకా విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం ఇంకా ఆస్పత్రిలోనే ఉంచారు.

ఎమ్మెల్యే పరామర్శ

విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అంగడగుండాలకు చేరుకుని మృతులకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ సూళ్లూరుపేట పట్టణాధ్యక్షులు కళత్తూరు శేఖర్‌రెడ్డి, నాయకులు గండవరం సురేష్‌రెడ్డి, గండవరం జగదీష్‌రెడ్డి, ఎం.దేవేందర్‌రెడ్డి, గోగుల తిరుపాల్ ఉన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పరసా వెంకటరత్నయ్య బాధిత కుటుంబాలను పరామర్శించారు.



మృతులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

అంతర్ జిల్లా దొంగ అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ

ఒంగోలు క్రైం: ఓ అతర్ జిల్లా దొంగను ఒంగోలు తాలూకా పోలీసులు స్థానిక దక్షిణ బైపాస్‌లో అరెస్టు చేశారు. అందుకు సంబంధించిన వివరాలను ఒంగోలు తాలూకా సీఐ గంగా వెంకటేశ్వర్లు సోమవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పోలీసులు నెల్లూరు జిల్లా కావలి మండలం సంకలవారితోటకు చెందిన కొమ్మాలపాటి గోవర్ధన్‌ను అరెస్టు చేసి అతని నుంచి రెండు సెల్ ఫోన్లు, రూ.25,400 నగదు, రోల్డ్ గోల్డ్ నగలు స్వాధీనం చేసుకున్నారు. గతంలో అతడు నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా జిల్లాలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతి కాలనీలోని ఓ ఇంట్లో దొంగతనం చేశాడు. అలాగే పోలేరమ్మ గుడి హుండీ పగులగొట్టి నగదు అపహరించాడు. అదేవిధంగా పేర్నమిట్టలోని ఓ ఇంట్లో 2 సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. కాగా అంతర్ జిల్లా దొంగను పట్టుకున్న ఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ అన్వర్‌బాషా, మౌలా, శివలను ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు అభినందించారని సీఐ పేర్కొన్నారు.


అనుమానంతో వ్యక్తిపై దాడి

వెంకటగిరిరూరల్: బైక్‌పై వస్తున్న ఓ యువకుడిపై ఆ ప్రాంతానికి చెందన కొందరు దాడి చేసి, బైక్‌ను ధ్వంసం చేసిన ఘటన ఆదివారం రాత్రి బాలాయపల్లి మండలంలోని వెంగమాంబపురం వద్ద జరిగింది. వెంగమనాయుడుపల్లికి చెందిన ముసునూరు వెంకటేష్ వ్యక్తి గత పనుల నిమిత్తం బైక్‌పై బాలాయపల్లికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెంగమాంబపురం వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి బైక్‌తో సమీపంలోని ఓ చిన్నారిని ఢీకొట్టి అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదంలో ఆ చిన్నారి కాలుకి తీవ్ర గాయాలయ్యాయి. కాగా అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న వెంకటేష్‌ను స్థానికులు ఆపి, ప్రమాదానికి కారణం అతడేనని భావించి దాడికి పాల్పడ్డారు. అనంతరం ఘటనతో అతనికి ఎలాంటి సంబంధం లేదని తెలుసుకుని విడిచిపెట్టారు. కాగా తీవ్ర గాయాలతో ఇంటికి చేరుకున్న వెంకటేష్‌ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సోమవారం తిరుపతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

కోనలో 3 నుంచి పవిత్రోత్సవాలు



పెంచలకోన ఆలయం

రాపూరు : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో వెలసిన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామికి సెప్టెంబర్ 3వ తేదీ నుంచి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీరామమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దేవస్థానంలో నిత్యం నిర్వహించే సేవల్లో తెలిసి, తెలియక సంభవించే సకలదోష ప్రాయశ్చిత్తం కోసం ఈ పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 3న సాయంత్రం వేదస్వస్తి, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రణం, అంకుర్పాణ, శ్రీవారికి స్నపన తిరుమంజనం, పవిత్రముల ప్రతిష్ట, ఆదివాస హోమం, అధివాస పవిత్ర సమర్పణ నిర్వహిస్తామని తెలిపారు. 4న సోమ కుంభారాధన, అగ్నిప్రతిష్ఠ, పవిత్రముల సమర్పణ, ప్రాకారోత్సవం, 5వ తేదీ చదుస్థానర్చన, వేద, దివ్యపారాయణం, హోమం, 6న శేషవాహనసేవ, చతుస్థానార్చన, శాంతి హోమం, మహాకుంభ ప్రోక్షణ, పూర్ణాహుతి నిర్వహిస్తామని తెలిపారు.

నెల్లూరులో 12 మి.మీ వర్షపాతం నమోదు

■ **సరాసరి వర్షపాతం 1 మి.మీ.**

నెల్లూరు(అర్బన్): ఆదివారం నుంచి సోమవారం ఉదయం 8.00 గంటల వరకు జిల్లాలో సరాసరి వర్షపాతం కేవలం ఒక మి.మీ.గా నమోదైంది. నెల్లూరులో అధికంగా 12 మి.మీ.ల వర్షం కురిసింది. తోటపల్లిగూడూరు మండలంలో 10.8 మి.మీ., ఇందుకూరుపేట మండలంలో 9.4 మి.మీ., పొదలకూరు మండలంలో 9 మి.మీ., వెంకటాచలంలో 3.8 మి.మీ., జలదంకి మండలంలో 1.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. మిగతా 40 మండలాల్లో చినుకు రాలలేదు. మబ్బులు కమ్మి మేఘాలు తేలిపోతున్నాయి.

విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కోసం గ్రాంట్ ఇన్ ఎయిడ్

నెల్లూరు రూరల్ : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మౌలానా అజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన మైనార్టీ విద్యాసంస్థల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా నిధులు ఇస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి ఇస్మాయిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాస్టల్ భవనాలు, వృత్తి విద్య ట్రైనింగ్ సెంటర్లు, అద్దె భవనాల నుంచి సొంత భవనాలు నిర్మించుకునేందుకు, మదర్సా సెంటర్లలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఈ నిధులను వినియోగించుకోవచ్చని తెలిపారు. రిజిస్టర్ అయిన సొసైటీలు, ట్రస్ట్‌లు, ఎన్‌జీఓల ద్వారా సంబంధింత విద్యా సంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం కోసం www.mgef.nic.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తమ ప్రతిపాదనలను సెప్టెంబర్ 20 లోపు పంపాలని తెలిపారు. వివరాలకు 0861–2311678 ఫోన్‌నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నవంబర్ 5న ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

నెల్లూరు(టౌన్): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్ష నవంబర్ 5న జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 8వ తరగతి చదువుతుండాలని, 2016–17 విద్యా సంవత్సరంలో 7వ తరగతిలో ఓసీ, బీసీలు 55 శాతం, ఎస్సీ, ఎస్టీలు 50 శాతం ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు. జెడ్పీ, ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉందని, దరఖాస్తులు సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా వచ్చే నెల 18 లోపు ఆన్‌లైన్లో సమర్పించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ.50, ఇతరులు రూ.100 ఫీజును వచ్చే నెల 20వ తేదీలోపు స్టేట్‌బ్యాంకులో చలానా రూపంలో చెల్లించాలని సూచించారు. వివరాలకు www.bseap.org వెబ్‌సైట్‌లో చూడవచ్చని తెలిపారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 32.6° / కనిష్టం: 25.6°

నేడు
వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
గరిష్టం: 31 సీ, కనిష్టం: 25 సీ

బుధవారం
వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 27 సీ.

గురువారం
చిరుజల్లులు కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 26 సీ

సోమశిలలో 9.732 టీఎంసీల నీరు



సోమశిల : సోమశిల జలాశయంలో సోమవారం 10.066 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి పైతట్టు ప్రాంతాల నుంచి 8,273 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 550 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నారు. జలాశయంలో 83.601 మీటర్ల మట్టం నమోదైంది. సగటున 49 క్యూసెక్కుల నీరు ఆవిరిరూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 3.561 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో సోమవారానికి 3.561 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 240 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం ఒక గ్రామ్	రూ.3,026
22 క్యారెట్ల బంగారం ఒక గ్రామ్	రూ.2,802
వెండి కిలో	రూ.40,400
వెండి గ్రాము రిటైల్ ధర	రూ.42.20

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 100
లేయర్	₹ 82
బ్రాయిలర్ చికెన్	₹164
స్కిన్‌లెస్ చికెన్	₹ 192
లేయర్ చికెన్	₹ 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	2000	3500	1000
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
32.8°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	కాకినాడ ఓట్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	కాకినాడ ఓట్
ఉ.10.30	కాకినాడ ఓట్
మ.02.30	కాకినాడ ఓట్
సా.04.30	కాకినాడ ఓట్
సా.05.00	కాకినాడ ఓట్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు




మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్



ఎన్‌సీసీ క్యాడెట్లకు వ్యాసరచన పోటీలు



నెల్లూరు(టౌన్) : స్వచ్ఛ సంకల్పం – స్వచ్ఛ సిద్ధి కార్యక్రమంలో భాగంగా 10వ ఆంధ్రా నావల్ యూనిట్ ఎన్‌సీసీ క్యాడెట్లకు స్థానిక సర్వోదయ కళాశాలలో సోమవారం స్వచ్ఛభారత్ కోసం నేను ఏం చేయగలను అనే అంశంపై వ్యాచరచన పోటీలు నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ భారత్‌ను తయారు చేయడంలో నా పాత్ర అనే అంశంపై షార్ట్ ఫిలింను ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్వోదయ, వీఆర్ కళాశాలల ఎన్‌సీసీ అధికారులు సురేష్, ప్రభాకర్, చిన్నారావు, దాసు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం..

- గ్రీవెన్స్‌లో అర్జీలిచ్చిన ప్రజలు

నెల్లూరు(వేదాయపాళెం) :

కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షణలు చేసి నా సమస్యలు పరిష్కారం కావడంలేదంటూ పలు ప్రాంతాల ప్రజలు సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో అధికారుల వద్ద విన్నవించుకున్నారు. నగరంలోని నెల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.వెంకటేశ్వర్లు డివిజన్ పరిధిలోని మండలాల నుంచి వచ్చిన వారు ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలపై అధికంగా అర్జీలు అందాయి. రైల్వే లైన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన రాపూరు మండలంలోని పలు గ్రామాల వారు నష్టపరిహారం కోరుతూ వినతి సమర్పించారు. ఈ నెలాఖరుకు ఆర్డీఓ పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో ఆయనకు ఇదే చివరి గ్రీవెన్స్‌డేగా మారింది. దీంతో ఆయా సమస్యల పరిష్కారం విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారు. రెండు రోజుల్లో వెళ్లిపోయే నాకు స్వల్పకాలంలో సమస్యలను పరిష్కరించేందుకు వీలుకాదంటూ ఆయా సమస్యలను చెప్పుకోడానికి వచ్చిన వారితో బాహాటంగానే చెప్పారు.



సమస్యలను తెలుసుకుంటున్న ఆర్డీఓ వెంకటేశ్వర్లు



గ్రీవెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్ మనోహర్, ఎంపీడీఓ వసుమతి

- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహులు సెలవుపై వెళ్లడంతో డిప్యూటీ తహసీల్దార్ మనోహర్, రూరల్ ఎంపీడీఓ వసుమతి, హౌసింగ్ ఏఈ మనోజ్‌కుమార్‌లు రూరల్ అర్బన్ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్బన్ ప్రాంతంలో శివారు ప్రాంతాల్లోని భూ ఆక్రమణలపై అర్జీలు అధికంగా అందాయి. నివేశన స్థలాలు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారు. రూరల్ ప్రాంత గ్రామాల సమస్యలను ఎంపీడీఓకు వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఎమ్మార్ వ్యాక్సిన్‌తో తట్టు, రుబెల్లా దూరం

నెల్లూరు(బారకాసు) : ఎమ్మార్ వ్యాక్సిన్ తోనే తట్టు, రుబెల్లా వ్యాధులు దూరమవుతాయని వైద్యారోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ షాలినిదేవి అన్నారు. సోమవారం నెల్లూరు వచ్చిన ఆమె బాలాజీనగర్‌లోని వికాస్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిది నెలల వయసున్న చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయస్సులోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు వ్యాక్సిన్ వేస్తారని చెప్పారు. వికాస్ స్కూల్‌లో ప్లే క్లాసు నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 430 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కర్తం జ్యోతి ప్రతాప్‌రెడ్డి, ఏఎన్‌ఎం ఉమ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థినికి వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్‌ఎం

గుర్తింపులేని కాలేజీలపై చర్యలకు డిమాండ్

నెల్లూరు(టౌన్) : జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునీల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నగరంలో ఆర్‌ఐఓ బాబూజాకబ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ వీఆర్సీలో ఉన్న మున్సిపల్ జూనియర్ కళాశాల, గూడూరులోని విద్యాలయ, తదితర 10 జూనియర్ కళాశాలలకు గుర్తింపు లేదన్నారు. వీటిలో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంతో పాటు మౌలిక వసతులను కల్పించాలన్నారు. నాయకులు హరికృష్ణ, చరణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఐఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | మంగళవారం | ఆగస్టు | 29 | 2017
సాక్షి

ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

- నూతన డీఎఫ్ఓ రామ్మోహన్‌రావు


రామ్మోహన్‌రావు

నెల్లూరు(బారకాసు) : జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి(డీఎఫ్ఓ) రామ్మోహన్‌రావు తెలిపారు. సోమవారం ఆయన నెల్లూరులోని ఆశాఖ జిల్లా కార్యాలయంలో డీఎఫ్ఓగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్న తీరుపై మొదటగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతానన్నారు. రవాణా చేపడుతున్న కీలకమైన వ్యక్తులు ఎవరనే విషయంపై నిఘా ఉంచుతామన్నారు. నిందితులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం పడుతున్న వార్షాలను దృష్టిలో ఉంచుకుని అడవిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. ఈకార్యక్రమాన్ని త్వరతిగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతామని తెలియచేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

- డీఎంహెచ్ఓ డాక్టర్ వరసుందరం


మాట్లాడుతున్న డాక్టర్ వరసుందరం

నెల్లూరు(బారకాసు) : వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ వరసుందరం అన్నారు. నెల్లూరులోని ఆశాఖ జిల్లా కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో సోమవారం హైరిస్క్ ఉన్న గ్రామాలకు చెందిన హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో మూడునెలల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించి వారిని చైతన్యపరచాలన్నారు. ఎక్కడైనా జ్వరాలు, లేదా డయేరియా కేసులున్నట్లు తెలిస్తే వెంటనే వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు ఆయా గ్రామాల ఆశ కార్యకర్తల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, ఎపెడిమిక్ విభాగాధికారి డాక్టర్ వీరప్రతాప్ పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఒకరికి తొమ్మిది నెలలు జైలు

నెల్లూరు(లీగల్) : అప్పు తీసుకొని తిరిగి చెల్లించే క్రమంలో చెల్లని చెక్కు ఇచ్చాడనే కేసులో నేరం రుజువుకావడంతో ఆలకంటే విజయాకు తొమ్మిది నెలల జైలు శిక్షతోపాటు రూ.3 లక్షల చెక్కు రొక్కాన్ని ఫిర్యాదికి చెల్లించాలని ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి అతిక్ అహ్మద్ సోమవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది కథనం మేరకు.. నెల్లూరు నగరం సంతపేట ప్రాంతానికి చెందిన ఫిర్యాది కంచర్ల శైలజ వద్ద నుంచి అదే ప్రాంతానికి చెందిన ఆళ్లకంట విజయ 25-09-2013న రూ.2.50 లక్షలు అప్పుగా తీసుకొని ప్రాంసరీ నోటు రాసిచ్చాడు. అప్పు తీర్చే క్రమంలో 28-05-2016న రూ.3 లక్షల చెక్కును ఇచ్చాడు. ఫిర్యాది ఆ చెక్కును తన బ్యాంక్ ఖాతాలో మరుసటిరోజు జమ చేయగా చెక్కు బౌన్స్ అయి తిరిగి వచ్చింది. ఫిర్యాది 26-06-2016న న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు పంపి అనంతరం కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో పై మేరకు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

మరో కేసులో..

రొయ్యలు మందులు అప్పుగా తీసుకుని ఆ అప్పును తిరిగి చెల్లించే క్రమంలో చెల్లని చెక్కు ఇచ్చాడని నమోదైన కేసులో వలమేటి వీర రాఘవులు తొమ్మిది నెలల జైలు శిక్షతోపాటు రూ.4,61,567లు చెక్కు మొత్తాన్ని ఫిర్యాదికి చెల్లించాలని ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి అతిక్ అహ్మద్ సోమవారం తీర్పుచెప్పారు. కేసు వివరాల మేరకు.. నెల్లూరు బృందావనం హైటెక్ ఫార్మా కంపెనీలో నెల్లూరు శెట్టిగుంటరోడ్డు ప్రాంతానికి చెందిన వీర రాఘవులు 31-03-2015న రూ.4,61,567లకు రొయ్యల మందులు తదితరాలు తీసుకెళ్లాడు. ఆ అప్పుకి సంబంధించి బాకీ చెల్లించేందుకు 21-12-2015న చెక్కు ఇచ్చాడు. ఫిర్యాది ఆ చెక్కును బ్యాంక్‌లోని తనఖాతాలో జమచేయగా నగదులేని కారణంగా చెక్కు బౌన్స్ అయి తిరిగి వచ్చింది. దీంతో ఫిర్యాది 3-02-2016న లీగల్ నోటీసు పంపి అనంతరం కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో పై మేరకు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

న్యాయం చేయండి సారూ..

- క్రైమ్ గ్రీవెన్స్‌లో బాధితుల వేడుకోలు

నెల్లూరు సిటీ : తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం నెల్లూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ గ్రీవెన్స్‌లో బాధితులు అర్జీలు ఇచ్చి పోలీసు ఉన్నతాధికారులను వేడుకున్నారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ అర్జీలు స్వీకరించి వారికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.


అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రామకృష్ణ

ఎస్సై అండతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు

చెందోటి సుజాతకు ఇచ్చిన చెక్కుల విషయంలో కేసు నమోదై నాయుడుపేట కోర్టు విచారించి కొట్టివేసింది. అయితే ఆమె నాయుడుపేట ఎస్సై తరపున మళ్లీ చెక్కులు, పాత ప్రాంసరీ జెరాక్స్ కాపీలను చూపి మా వద్ద డబ్బులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తూ అసభ్యకరంగా మాట్లాడుతోంది. పక్షపాతంతో బాధపడుతున్న నా భర్త రజాక్ భయంతో ఇంటి నుంచి మూడు రోజుల క్రితం ఎక్కడికో వెళ్లిపోయాడు. ఇప్పుడు ఎస్సై ఆమెతో సెటిల్‌మెంట్ చేస్తానని చెబుతున్నాడు. ఒప్పుకోకపోతే మా కుటుంబం మొత్తంపై కేసులు పెడతామని బెదిరిస్తున్నాడు.

– షేక్ షాహీనా,
శెట్టిపల్లివారి వీధి, నాయుడుపేట

కుమార్తె, మనువడి ఆచూకీని తెలియచేయండి

మా ఇంటి పక్కన ఉంటున్న పీ వినోద్ నా కుమార్తె రాజేశ్వరి, మనవుడు నివాస్‌కు మాయమాటలు చెప్పి గత నెల 14వ తేదీన తీసుకెళ్లాడు. ఇప్పటివరకు కుమార్తె, మనువడి ఆచూకీ లభించలేదు. వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదు. మా బిడ్డను ఏం చేశాడోనని భయంగా ఉంది. వినోద్‌ను విచారించి తగిన చర్యలు తీసుకోండి.

– సుబ్బమ్మ, శ్రీరామపురంగ్రామం,
వెంకటాచలం మండలం

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశాడు

నెల్లూరు కోటమిట్టకు చెందిన సయ్యద్ అన్వర్ బాషా ఉద్యోగాలు ఇప్పిస్తానని మా వద్ద నుంచి డబ్బులు వసూలు చేశాడు. అయితే ఉద్యోగాలు ఇప్పించకుండా పరారయ్యాడు. 2015 ఆగస్టు నెలలో 5వ నగర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. ఇప్పటి వరకు న్యాయం జరగలేదు. మాకు న్యాయం చేయండి.

– బీవీనగర్ వాసులు, నెల్లూరు

విద్యుత్ కార్మికుల సమ్మె నోటీసు

నెల్లూరు(వీఆర్సీసెంటర్) :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని విద్యుత్ సంస్థల యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు సూరిబాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు అన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి నల చొక్కాలతో విద్యుత్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులపై చిన్నచూపు చూస్తున్నారన్నారు. కార్మికుల చట్టాలను కాలరాసి చంద్రబాబునాయుడు దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. 7వ వేతన కమిషన్ సూచనల మేరకు ప్రతి కార్మికుడికి నెలకు రూ.18వేలు వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడం, మృతిచెందిన కుటుంబాలకు రూ.10 లక్షలు నష్టపరిహారం, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని ప్రభుత్వం హెచ్చరించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. సమ్మెపై కొన్ని యూనియన్లు తప్పుదోవపట్టిస్తున్నాయని, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీలకు ఇది వరకే నోటీసు అందించడం జరిగిందన్నారు. వైఎస్సార్ విద్యుత్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ సమ్మెకు తమ మద్దతు ఉంటుందని, అన్ని యూనియన్లు మద్దతు ఇచ్చి కార్మికుల పక్షాన నిలబడాలని కోరారు. అనంతరం ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ కె.విజయకుమార్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో పలు యూనియన్ల నాయకులు విక్టర్, వాసిరెడ్డి సుధాకర్‌రావు, జాకీర్ హుస్సేన్, కృష్ణ, హాజరత్‌వలీ, జీఎస్ బాబు, సుమన్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.


ఎస్ఈకు సమ్మె నోటీసు ఇస్తున్న నాయకులు

కుమార్తె, మనువడు అదృశ్యంపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ : ఈనెల 24వ తేదీన తన కుమార్తె, మనువడిని తీసుకుని కుట్టుమిషన్ పనికి వెళుతున్నానని చెప్పి తిరిగిరాలేదని వెంకటరమణమ్మ అనే మహిళ సోమవారం నెల్లూరు ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల వివరాలు మేరకు.. నగరంలో నివాసం ఉండే ఆత్మకూరుకు చెందిన ఏ వాసు అనే వ్యక్తితో ఎనిమిదేళ్ల క్రితం వెంకటరమణమ్మ కుమార్తె ప్రసన్నలక్ష్మికి వివాహం జరిగింది. వీరికి ఏడు సంవత్సరాల బాబు ఉన్నాడు. వాసు, ప్రసన్నలక్ష్మిలు కుటుంబ తగాదాల నేపథ్యంలో విడిపోయారు. ప్రసన్నలక్ష్మి ఆరునెలల నుంచి బీవీగనర్‌లోని తల్లి వెంకటరమణమ్మ వద్దనే ఉంటోంది. బీవీనగర్ సెంటర్‌లో టైలర్ షాప్‌లో కుట్టు పనిచేస్తోంది. రోజు మాదిరిగానే ఈనెల 24వ తేదీ ఉదయం ప్రసన్నలక్ష్మి కుమారుడితో కలిసి పనికి వెళుతున్నాని బయలుదేరింది. సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో వెంకటరమణమ్మ స్థానికులను విచారించింది. పోలీసు కాలనీలో నివాసం ఉంటున్న ఆర్లగడ్డ వెంకట్రావుతో ప్రసన్నలక్ష్మికి పరిచయం ఉంది. అతను తన కుమార్తె, మనువడిని తీసుకెళ్లి ఉంటాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఐసీడీఎస్‌లో ఆరుగురికి రివర్షన్

- కండిషన్ ప్రమోషన్లకు తిలోదకాలు
- వేతనాలు, అన్ని రకాల బెనిఫిట్స్ రికవరీకి ఆదేశం
- అటెండర్లుగా టైపిస్టులు, సీనియర్ అసిస్టెంట్లు

ఒంగోలు టౌన్ : ఐసీడీఎస్‌లో నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు పొందిన ఆరుగురిని రివర్షన్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కండిషన్ ప్రమోషన్స్ కింద పదోన్నతులు పొందిన ఆరుగురు నిర్ణీత వ్యవధిలోగా పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకుండా పదోన్నతులు పొందిన విషయాన్ని సవాల్ చేస్తూ సమాచార హక్కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.గంగాధర్ ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల ప్రాజెక్టు పరిధిలో పదోన్నతులు పొందిన ఆ ఆరుగురికి షోకాజు నోటీసులు జారీచేశారు. మిమ్మల్ని ఎందుకు రివర్షన్ చేయరాదంటూ వారికి మరోమారు నోటీసులు జారీచేశారు. అయినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపవడంతో ఆ ఆరుగురికి రివర్షన్ ఇచ్చి ఇప్పటి వరకు వారు పొందిన వేతనాలు, అన్ని రకాల బెనిఫిట్స్ రికవరీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు, నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు, గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరి నుంచి రికవరీ చేయాలంటూ మహిళా శిశు సంక్షేమశాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ శ్రీనివాస్ మూడు జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చారు. ప్రకాశం జిల్లాలోని మద్దిపాడు ప్రాజెక్టుకు చెందిన సయ్యద్ అబ్దుల్ హఫీజ్, వేటపాలెం ప్రాజెక్టుకు చెందిన ఎస్.అన్నమ్మలు టైపిస్టులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. వారిరువురి నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. అదేవిధంగా గుంటూరు ప్రాజెక్టులో బి.రవికుమార్, సీహెచ్ అరుణ్‌రాణి, నెల్లూరు జిల్లాకు చెందిన ఏవీ సుబ్బయ్య, ఎస్.గిరిధర్‌ల నుంచి వేతనాలు, ఇతర బెనిపిట్స్ రికవరీ చేయడంతో పాటు వారిని తిరిగి పాత పోస్టింగ్‌లైన అటెండర్లుగా రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మహిళా శిశు సంక్షేమశాఖలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్కసారిగా ఆరుగురిని రివర్షన్ చేయడం ఆ శాఖలో సంచలనమైంది. మూడు జిల్లాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు ఈ విషయమే చర్చించుకుంటుండటం గమనార్హం.

పరిష్కారం చూపండి బాబూ

మండల రెవెన్యూ కార్యాలయాల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోక కలెక్టరేట్‌కు వచ్చామని, జిల్లా అధికారులు స్పందించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అర్జీదారులు వేడుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డేకు జిల్లా నలుమూలల నుంచి బాధితులు తరలివచ్చారు. కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు, జేసీ–2 వెంకటసుబ్బారెడ్డి, డీఆర్‌ఓ వి.వెంకటసుబ్బయ్య అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. –నెల్లూరు(పొగతోట)


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు

గ్రీవెన్స్‌డేలో అర్జీదారుల ఆవేదన

నోటికాడ కూడు లాగేశాయి



50 ఏళ్ల నుంచి మాతమ్ములుగా ఉంటూ జీవిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు తీసుకొచ్చి మా నోటికాడ కూడులాగేశాయి. ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నాం. వృత్తిమానేస్తే సాగుభూములు, పక్కా గృహాలు, పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఇంత వరకు పట్టించుకోలేదు. మా సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టరేట్‌లో ఆత్మహత్య చేసుకుంటాం. –మాతమ్మలు, గూడూరు

భూములు అక్రమించారు

మా గ్రామంలో సర్వే నంబర్ 748/7లో రెండున్నర ఎకరాల భూములను సాగు చేసుకుంటున్నాం. భూములకు సంబంధించి పట్టాలున్నాయి. అధికారులు, భూస్వాములు కుమ్మక్కై అండగల్‌లో పేర్లు మార్పు చేశారు. జిల్లా అధికారులు విచారించి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలి. –పెంచలయ్య, ప్యాడసన్స్ గ్రామం, దగదర్తి మండలం

మీ–సేవ సర్వీసులు మంజూరు చేయించండి



2014లో మీ–సేవ కేంద్రాల కోసం దరఖాస్తులు చేసుకున్నాం. 78 మందిని ఎంపిక చేశారు. లైసెన్స్‌ల కోసం ఒక్కొక్కరు రూ.28 వేలు డీడీ రూపంలో చెల్లించాం. ఏపీ ఆన్‌లైన్ సేవలు ప్రారంభించాం. మీ–సేవ కేంద్రాలు రాని కొంత మంది కోర్టును ఆశ్రయించారు. దీంతో 78 మందికి మీ–సేవ సర్వీసులు ఇవ్వలేదు. జిల్లా అధికారులు విచారించి మీ–సేవ సర్వీసులు వెంటనే మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలి. –నిరుద్యోగులు

నష్టపరిహారం మంజూరు చేయండి



గ్రామ సమీపంలో తెలుగుగంగ బ్యాలెన్స్ రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ చేశారు. ముంపు భూముల్లో పదేళ్ల నుంచి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నాం. భూములు ముంపులో పోవడంతో ఉపాధి కోల్పోయి వలస కూలీలుగా మారాం. రిజర్వాయర్ నీటిలో మునిగిపోయే భూములకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. –ఆల్తూరుపాడు గ్రామస్తులు, డక్కిలి మండలం

దివ్యాంగులకు నివాస స్థలాలు కేటాయించాలి



జిల్లాలో దివ్యాంగులు ఉపాధి లభించక ఇళ్ల లేక అవస్థలు పడుతున్నారు. దివ్యాంగులందరికీ నివాస స్థలాలు కేటాయించాలి. పింఛన్ రూ.1,000 నుంచి రూ.3,000లకు పెంచాలి. దివ్యాంగుల కార్పొరేషన్‌కు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలి. –ఏపీవీహెచ్‌పీఎస్ నాయకులు

నేడు తుది ఎంఆర్ఆర్ సమావేశం


షార్‌లోని వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్ నుంచి ట్రాక్‌పై ప్రయోగవేదికకు తరలిస్తున్న పీఎస్ఎల్‌వీ సీ39 రాకెట్

శ్రీహరికోట (సూళ్లూరుపేట): సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ నెల 31న సాయంత్రం 6.59 గంటలకు ప్రయోగించనున్న పీఎస్ఎల్‌వీ సీ39కు సంబంధించి మంగళవారం షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాల్లో తుది విడత మిషన్ సంసిద్ధత(ఎంఆర్ఆర్) సమావేశం నిర్వహించనున్నారు. షార్‌లోని రెండో ప్రయోగవేదికకు సంబంధించిన వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్ (వ్యాబ్)లో రాకెట్ అనుసంధానం పనులు పూర్తి చేసి ఆదివారం వ్యాబ్‌నుంచి ప్రయోగవేదికకు అనుసంధానించే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రయోగవేదిక మీద సోమవారం అన్ని తనిఖీలు పూర్తిచేసి మంగళవారం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించిన అనంతరం లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (ల్యాబ్) ప్రయోగ తేదీని, కౌంట్‌డౌన్ సమయాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ప్రయోగం 31న సాయంత్రం 6.59 గంటలకే అని ఇస్రో ప్రకటించింది. ప్రయోగానికి 30 గంటల ముందు అంటే 30న మధ్యాహ్నం 1.59 కౌంట్‌డౌన్ నిర్వహించే అవకాశం ఉంది. ఈ విషయాన్ని మంగళవారం రాత్రి నిర్వహించబోయే ల్యాబ్ సమావేశంలో ప్రకటిస్తారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు శాస్త్రవేత్తలు తలమునకలై ఉన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 11 ఫిర్యాదులు

నెల్లూరు(పొగతోట) :జేసీ–2 వెంకటసుబ్బారెడ్డి, డీఆర్‌ఓ వెంకటసుబ్బయ్య డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డయల్ యువర్ కలెక్టర్‌కు 11 మంది ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు.

ఆటా–2017కు ఉత్తమ రచయితగా ప్రేమకిషోర్

నెల్లూరు (టౌన్):ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిఏటా నిర్వహించే ఆటా–2017 జాతీయ పురస్కారానికి ఉత్తమ రచయిత కేటగిరిలో డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆర్.ప్రేమకిషోర్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు సోమవారం ఆటా జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరావు నుంచి సందేశం వచ్చింది. ఆటా జాతీయ పురస్కారాన్ని అక్టోబర్ 8వ తేదిన భద్రాచలంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ తదితరుల సమక్షంలో ప్రేమకిషోర్ దంపతులు అందకోనున్నారు. ఈ ఏడాది జరిగిన నంది నాటకోత్సవాల్లో ప్రేమకిషోర్ రచించిన రేపల్లె నాటకానికి రెండు నంది అవార్డులు వచ్చాయి.

రూ.22 లక్షలు పలికిన వినాయక లడ్డూ


లడ్డూను తీసుకెళుతున్న కట్టా రామచంద్రారెడ్డి

చిల్లకూరు: మండలంలోని తిప్పగుంటపాళెంలో వినాయక విగ్రహం వద్ద ఉంచిన ఐదు కిలోల లడ్డూను తొమ్మిది మంది భక్తులు రూ.22,39,515కు వేలంపాటలో దక్కించుకున్నారు. మండలంలోని ముత్యాలపాడుకు చెందిన ఆడిటర్ కట్టా రామచంద్రారెడ్డి తిప్పగుంటపాళెంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో వినాయకుని వద్ద ఉంచిన లడ్డూను గ్రామంలోని యువత సోమవారం వేలం పాట నిర్వహించారు. లడ్డూపై వచ్చిన ఆదాయాన్ని ఆలయ నిర్మాణానికి వినియోగిస్తామని ముందుగానే చెప్పారు. దీంతో ఆడిటర్ రామచంద్రారెడ్డి రూ.5 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. అయితే గ్రామంలోని మరో ఎనిమిది మంది యువకులు ముందుకొచ్చి లడ్డూలో తమకు భాగం ఇవ్వాలని కోరారు. దీంతో మరోసారి వేలం పాట నిర్వహించారు. దీంతో యువకులు, రామచంద్రారెడ్డి కలిసి ఆ లడ్డూను రూ.22,39,515కు పాడుకున్నారు. ఈ సొమ్ముతో వినాయక ఆలయ నిర్మాణం చేపడుతామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోనే టీడీపీ గెలుపు

సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి


కాలిపోయిన ఇల్లును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం(సర్వేపల్లి): సీఎం చంద్రబాబు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడంతోనే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపొందినట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పుంజులూరుపాడుకు చెందిన పామంజి శైలజ ఇల్లు ఐదు రోజుల క్రితం బాణసంచా పడి కాలిపోయింది. సోమవారం ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి రూ.5వేలు నగదు, బస్తా బియ్యం, దుస్తులు అందజేశారు. గ్రామ సర్పంచ్ కె.విజయ భాస్కర్‌నాయుడు చేత మరో రూ.5 వేలు ఇప్పించారు. శైలజకు పక్కా గృహం మంజూరు చేయించేందుకు కలెక్టర్‌తో మాట్లాడుతానని తెలిపారు. అనంతరం నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై విలేకరులతో మాట్లాడారు. బాబు తన అధికార బలాన్నంతా ఉపయోగించడంతో నంద్యాలలో గెలవగలిగారన్నారు. టీడీపీకి ఓటువేస్తేనే నంద్యాల అభివృద్ధి చేస్తానని ఓటర్లను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. చివరకు ఎన్నికల సంఘాన్ని నియంత్రించే విధంగా బాబు వ్యవహరించారని ఆరోపించారు. లెక్కలేనంత డబ్బును పంచి ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారన్నారు. మూడేళ్లపాలనలో చంద్రబాబు వైఫల్యాలు ప్రజలందరికీ తెలుసునన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు మందల వెంకటశేషయ్య, మండల ఉపాధ్యక్షుడు శ్రీధర్‌నాయుడు, సర్పంచ్ కె.విజయభాస్కర్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు బాలయ్యనాయుడు, కె.మోహన్‌నాయుడు, మండల కో–ఆప్షన్ సభ్యుడు హుస్సేన్, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, నరసయ్య పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు అదనపు నిధులు

నెల్లూరు(వేదాయపాళెం) : నెల్లూరురూరల్ మండలంలోని గ్రామాల్లో గతంలో అసంపూర్తిగా ఆగి ఉన్న గృహ నిర్మాణాలకు అదనపు నిధులు మంజూరైనట్లు రూరల్ హౌసింగ్ ఏఈ మనోజ్ కుమార్ తెలిపారు. 2014–15, 2015–16 ఏడాదికి గాను ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.25 వేలు అదనంగా కేటాయించినట్లు పేర్కొన్నారు. 2016–17 ఏడాదికి గాను మండల పరిధిలోని గ్రామాల్లో 500 గృహాలు మంజూరయ్యాయని, వీటిలో 230 వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. 2017–18 ఏడాదికి గానూ 450 పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. 243 గృహాలు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని త్వరలో కలెక్టర్ ఆమోదంతో లబ్ధిదారుల పేర్లు ప్రకటించనున్నట్లు తెలిపారు.

మహిమాన్వితుడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి


మల్లాంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం

- శిల్పకళకు ఆదర్శం మల్లాం సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయం
- ఈ నెల 31 నుంచి బ్రహ్మోత్సవాలు

చిట్టమూరు: మండలంలోని మల్లాంలో స్వయంభువుగా కొలువైన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ప్రాచీన శిల్పకళకు ఆదర్శంగా నిలుస్తోంది. మల్లాంలో ఏడో శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం శిల్పుల ప్రావీణ్యతకు అద్దం పడుతోంది. చోళ రాజు పాండ్యభూపతి నిర్మించగా, 11వ శతాబ్దంలో కుళుత్తోంగుడు అభివృద్ధి చేశారు. ఆలయంలో విఘ్నేశ్వరుడు, కోమలేశ్వరుడు, కాలభైరవుడు, కామాక్షిదేవి, వల్లీ దేవసేన, నటరాజు, విష్ణువు, చండికేశ్వరుడు విగ్రహాలు శిల్పుల కళకు ప్రతీకగా నిలిచాయి. ఆలయ ప్రాంగణంలో స్వామివారి శతస్తంభ కల్యాణ మండపానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ మండపాన్ని కంచికి చెందిన తండ్రీకొడుకులు ఆర్ముగంస్వామి, కుమారస్వామి నిర్మించారు. భారత, భాగవత, రామాయణ ఇతిహాసాలను చిత్రీకరించి అత్యంత రమణీయంగా చెక్కారు. శిల్పి కుమారుడు తంజావూరులోని తన ప్రియురాలికి ఈ శత స్తంభ కల్యాణ మండపాన్ని చూపేందుకు ఓ అర్ధరాత్రి అశ్వాలకు ఆయువు పోసి తూర్పు వైపునకు మరలి ఉన్న మండపాన్ని దక్షిణం వైపునకు మరల్చి కదిలిపోయే సమయంలో గమనించిన తండ్రి ఆర్ముగంస్వామి


సుబ్రహ్మణ్యేశ్వరుడు

అశ్వాల ముందర కాళ్లు నరికి, కొడుకును చంపి తానూ ఆత్మహత్య చేసుకుంటాడని ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తోంది. అందుకే మల్లాం గ్రామానికి తిరుగుడు మల్లాం అని కూడా పేరొచ్చింది. ఈ ఆలయం నిర్మించడానికి దారి తీసిన పరిస్థితులను తెలిపేలా ఆలయ గోడలపై దేవనాగరిక లిపితో 240 శాసనాలను చెక్కించారు.

కొడిముద్ద ప్రసాదం తీసుకుంటే సంతానం

సంతానం లేని వారు ధ్వజారోహణం రోజున కొడిముద్ద ప్రసాదం తీసుకుంటే వారికి తప్పక సంతానం కలుగుతుందని ప్రగాఢ నమ్మకం. తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి కొడిముద్దను స్వీకరిస్తారు. ఆలయ శత స్తంభ కల్యాణ మండపంలో వివాహాలు చేసుకున్న దంపతులు సుఖసంతోషాలతో ఉంటారని భక్తుల నమ్మకం. ఆలయంలో కుజదోష నివారణ పూజలు చేయడం వల్ల దోషం పూర్తిగాపోతుందని చరిత్ర చెప్తోంది.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్ట్ 31న విఘ్నేశ్వర పూజతో అంకురార్పణ, సెప్టెంబర్ 1న ధ్వజారోహణం, 5న ఫలాభిషేకం, నందిసేవ, 6న రథోత్సవం, 8న కల్యాణ రాయభారం, 9న కల్యాణం, తలంబ్రాలు, 10న వసంతోత్సవం, 11న అలకలతోపు, 12న ఏకాంతసేవను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రమణారెడ్డి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పాపారెడ్డి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

ధ్యాన్‌చంద్‌కు కళా నీరాజనం

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు శివగిరికాలనీకి చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయిని, కళాకారిణి పార్వతి అగ్గిపుల్లతో సూక్ష్మ హాకీ స్టిక్, బంతి నమూనాలను తీర్చిదిద్దారు. కళాత్మకంగా అగ్గిపుల్లలను కట్‌చేసి హాకీ స్టిక్‌గా, బంతిగా ఫెవిక్విక్‌తో తీర్చిదిద్దానన్నారు. నాలుగు సెంటీమీటర్ల హాకీ స్టిక్, మూడు సెంటీమీటర్ల వ్యాసంలో బంతిని తయారుచేసేందుకు మూడు గంటల సమయం పట్టిందని తెలిపారు.

\- నెల్లూరు(బృందావనం)


అగ్గిపుల్లలతో తీర్చిదిద్దిన హాకీ స్టిక్, బంతి

అయ్యో..పాపం

- దివ్యాంగుల జంటకు బతుకు భారం
- ఉపాధి కల్పించి ఆదుకోవాలని వినతి

గూడూరు: వాళ్లిద్దరూ దివ్యాంగులు.. భర్తకు చూపులేకపోగా.. భార్యకు కాలుచచ్చుబడి సక్రమంగా నిలబడలేని పరిస్థితి. అయినా చూపులేని భర్తకు తానే ఆసరాగా ఉంటూ, అతనికి అవసరమైన అన్నీ సపర్యలు చేస్తూ.. కాలు వంకరైనా పనులకెళ్లి భర్త పింఛన్‌కు తోడు తన సంపాదనను జోడించి బతుకు బండిని లాక్కొస్తున్నారు. ఈ మొత్తంతో పచ్చడి మెతుకులతో సరిపెట్టుకుంటూ బిడ్డను చదివించుకోలేక పడరాని కష్టాలు పడుతూ జీవనపోరాటం సాగిస్తున్నారు.

గూడూరు పట్టణంలోని ఎగువవీరారెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన జయరామయ్య, హైమావతి పెద్ద కుమారుడు పల్లం వెంకటేశ్వర్లుకు చిన్నతనం నుంచే కంటిచూపు సక్రమంగాలేదు. వెంకటేశ్వర్లుకు పదో తరగతి వరకూ కొంత మేర కంటి చూపు ఉండగా, పరీక్షను అటెండర్‌తో రాయించాల్సి ఉండింది. అప్పట్లో ఎంఈఓ అందుకు అంగీకరించగా, ప్రిన్సిపల్ అంగీకరించకపోవడంతో అంతటితో చదువును ఆపేయాల్సి వచ్చింది. అప్పటి నుంచి చూపు పూర్తిగా దెబ్బతినింది. బాలాయపల్లి మండలం జయంపు గ్రామానికి చెందిన వెంకటరత్నమ్మ పెద్ద మనస్సుతో చూపులేదని తెలిసీ వెంకటేశ్వర్లును వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం వారికి చైత్ర అనే నాలుగేళ్ల కుమార్తె ఉంది. ఈ క్రమంలో చిన్నారిని బడికి కూడా పంపే పరిస్థితి లేక వెంకటేశ్వర్లు దంపతులు పడరాని పాట్లు పడుతున్నారు.

దరఖాస్తు చేసుకుంటున్నా ప్రయోజనం శూన్యం

వెంకటేశ్వర్లు 2002 నుంచే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నారు. అప్పట్లో సీనియార్టీ, వికలత్వ పరిస్థితిని బట్టి ఆ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారని, ప్రస్తుతం తనకు 36 ఏళ్లు వచ్చినా ఏ పోస్టూ రాలేదని వెంకటేశ్వర్లు వాపోయారు. భార్య వెంకటరత్నమ్మకు కాలు చచ్చుబడిపోయినా, పదో తరగతి వరకు చదివారు. ఆమె 2008 నుంచి దివ్యాంగుల కోటాలో పూర్తి చేసే పోస్టులకు దరఖాస్తు చేస్తూనే ఉన్నా ప్రయోజనం మాత్రం లేదు. గతంలో కలెక్టర్‌గా జానకి ఉన్న సమయంలో సీనియార్టీ ప్రాతిపదికన ఉద్యోగాలిచ్చారని, కానీ ఇప్పటి కలెక్టర్ మాత్రం ప్రతిభ ఉంటేనే ఇస్తామంటున్నారని వాపోయారు. తమ దయనీయ పరిస్థితిని చూసి ఒకరికి చిన్నపాటి ఉద్యోగమిచ్చినా జీవితాంతం రుణపడి ఉంటామని ఆ దంపతులు కంట తడిపెడుతూ విజ్ఞప్తి చేస్తున్నారు.


కుమార్తెతో వెంకటేశ్వర్లు, వెంకటరత్నమ్మ

ఊడల మర్రి @ వందేళ్లు

- గండవరం గ్రామానికి ల్యాండ్ మార్క్

కొడవలూరు: వందేళ్ల నాటి ఊడలమర్రి గ్రామంలోని చిన్నారులకు ఊయలగా, గ్రామానికి ల్యాండ్ మార్క్‌గానూ ఉపయోగపడుతోంది. గండవరం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఈ ఊడల మర్రి వందేళ్ల నాటిదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో తొమ్మిది దశాబ్దాల వయస్సున్న వారికి ఊహ తెలిసినప్పటి నుంచే ఇక్కడ మర్రి చెట్టు ఉందట. ఇది గ్రామ ప్రధాన కూడలిలో ఉండటంతో ఊడలమర్రి నుంచి ఫలానా దిక్కుకు వెళ్లాలని సూచిస్తుంటారు. ఊడలు నేలకు తగులుతూ ఉండటంతో గ్రామంలోని చిన్నారులు వీటిని ఊయలగా ఉపయోగిస్తున్నారు. ఏ సమయంలో చూసినా ఈ చెట్టు వద్ద పదుల సంఖ్యలో చిన్నారులు సందడి చేస్తుంటారు. పాఠశాల సమయాల్లో మినహా ఈ చెట్టు ఊడలు ఖాళీగా ఉండటం అరుదు.


వందేళ్లు నిండిన ఊడల మర్రి


ఊడలతో ఊగుతూ ఆనందిస్తున్న చిన్నారులు

నేడు జాతీయ క్రీడల దినోత్సవం

క్రీడాకారులతో ఆడుకుంటున్నారు





■ పేరుకే కొత్తపాలసీలు
■ డీఎస్‌ఏలో నిస్తేజం
■ అసోసియేషన్లలో వర్గపోరు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయతీ. క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ధ్యాన్‌చంద్ సుపరిచితుడు. అనేక కష్టనష్టాలకోర్చి జాతీయ క్రీడ హాకీ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. జర్మనీ తరపున ఆడాలన్న అడాల్ఫ్ హిట్లర్ కోరికను సున్నితంగా తోసిపుచ్చి దేశభక్తిని చాటారు. ఆయన జయంతి సందర్భంగా జాతీయ క్రీడల దినోత్సవాన్ని మంగళవారం దేశవ్యాప్తంగా జరుపుకొంటున్నాం. జిల్లా క్రీడా పరిస్థితులపై సమీక్షించుకోవడం ద్వారా క్రీడాస్ఫూర్తికి పునరంకితం కావాల్సిన అవసరం ఉంది.

అసోసియేషన్ల వింత పోకడ

గతంలో క్రీడాకారులు తక్కువ సంఖ్యలో ఉండేవారు. ప్రస్తుతం క్రీడాకారుల సంఖ్య పెరిగినా, వాసి తగ్గింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని క్రీడాభివృద్ధిని సాధించాల్సిన క్రమంలో ప్రభుత్వ విధానాలు, అసోసియేషన్ల విపరీత తీరుతెన్నులతో వర్ధమాన క్రీడాకారులతో ఆడుకుంటున్నాయి. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు కొత్త పాలసీలను తీసుకొస్తోంది. ఆ పాలసీల్లో పేరు మాత్రమే కొత్త కాగా, మిగిలిన విధానమంతా పాతదే. పంచాయత్ యువ క్రీడా ఔర్ ఖేల్ అభియాన్(పైకా), రాజీవ్‌గాంధీ ఖేల్ అభియాన్(ఆర్జీకేఏ), ప్రస్తుతం ఖేలో ఇండియా.. ఇలా పాలసీ పేర్లను మార్చడం తప్పితే క్రీడల్లో పురోగతి ఏ మాత్రం కనిపించడం లేదు.

అసోసియేషన్లలో వర్గపోరు

జిల్లాలో వివిధ క్రీడల అభివృద్ధికి సుమారు 47 అసోసియేషన్లు నమోదై ఉన్నాయి. అయితే వర్గ పోరుతో 3, 4 గ్రూపులుగా తయారయ్యాయి. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఈ అసోసియేషన్లు తమ ఆధిపత్యం కోసం చేసే యత్నాల్లో ప్రతిభ గల క్రీడాకారులు బలైపోతున్నారు. అసోసియేషన్లను నియంత్రించాల్సిన ఒలంపిక్ అసోసియేషన్లో సైతం ఇదే తంతు కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. క్రీడా ప్రాధికార అభివృద్ధి సంస్థ, కోచ్‌లు, అసోసియేషన్లు సాధారణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో పూర్తిగా విఫల మయ్యాయని చెప్పకతప్పదు. జాతీయ క్రీడా దినోత్సవానికి ఒక్క రోజు ముందుగా స్టేడియంలో పోటీలను నిర్వహిస్తున్నామని ప్రకటన ఇవ్వడమే ప్రభుత్వ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. జిల్లాలో క్రీడలకు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పేర్లకే పరిమితం.. నిస్తేజంగా డీఎస్‌ఏ

జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ(డీఎస్‌ఏ) క్రీడలను అభివృద్ధి చేయడంలో, మౌలిక వసతుల కల్పనలో నిస్తేజంగా మారింది. మౌలిక వసతుల కల్పనకు ఆయా సంస్థలకు ఇవ్వడం, వాటిపై డీఎస్‌ఏకు పట్టులేకపోవడం ప్రధాన ప్రతిబంధకంగా మారుతోంది. గ్రామ పంచాయతీ స్థాయిలో పాఠశాలల్లో మైదానాలను రూపొందించే పనులను ఉపాధి హామీ పథకం ద్వారా డ్వామా శాఖకు అప్పగించారు. శాప్, డ్వామాల మధ్య సమన్వయం లేకపోవడంతో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటోంది. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల రూ.2.5 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినా, ఒక్క మైదానాన్ని కూడా ఆడేందుకు అనువుగా రూపొందించలేదు. మౌలిక వసతుల కల్పనలో ప్రచారార్భాటం తప్ప క్రీడాకారులకు ఏ విధంగా ఉపయోగపడటంలేదని సీనియర్ క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. మౌలిక వసతుల కల్పనను ప్రభుత్వం ఆయా శాఖలకు అప్పగించడంతో డీఎస్‌ఏ అధికారులు ఆ పనుల తీరుతెన్నులను పరిశీలించడానికి తప్ప పర్యవేక్షించడానికి ఏ మాత్రం ఆస్కారం ఉండటంలేదు. ఏడాదిలో వివిధ విభాగాల్లో 20 మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. అయితే వీరికి కేవలం స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల్లో ప్రశంసపత్రాలను ఇచ్చి సరిపెట్టారు. అవసరానికి అనుగుణంగా కోచ్‌ల నియామకం జరగకపోవడంతో క్రీడాభివృద్ధి కుంటుపడుతోంది. అవసరానికి మించి గ్రౌండ్స్‌మెన్, వాచ్‌మెన్లు, తదితర ఉద్యోగులను అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమించడం చర్చనీయాంశమైంది. పనులను చేయాల్సిన డ్వామా, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ లాంటి సంస్థలు ఏ మేరకు పనులు చేశారో ప్రశ్నించే వారే కరువైపోతున్నారు. దీంతో క్రీడా మౌలిక సదుపాయాలు నత్తనడకన సాగుతున్నాయి.

అంతా ప్రచారార్భాటమే..

...ష్ట్ర ప్రభుత్వం జిల్లాకో మినీ స్టేడియం, అనంతరం నియోజకవర్గానికి ఓ స్టేడి...యాన్ని నిర్మిస్తామని ప్రకటించింది. తర్వాత ప్రతి పాఠశాలలో మైదానాలను ...భివృద్ధి చేస్తామని, క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రచారం ...స్తోంది. ప్రతి ఆటకు అకాడమీలను ఏర్పాటు చేస్తామని ప్రచారార్భాటం ...స్తోంది. తాజాగా జిల్లాలో అకాడమీల ఏర్పాటుకు సన్నాహాలు పూర్త...య్యాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పే మొగళ్లపాళెం క్రీడా ...ంప్లెక్స్ పనులు ఇంతవరకూ ప్రారంభం కాకపోవడం గమనార్హం.



ఆడేందుకు అనువుగా లేని మైదానం

...ప్రోత్సాహ సిరి.. సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్

- జిల్లా క్రీడాకారులకు వరం
- ఏడేళ్లలో 2771 మందికి అవార్డులు

...ల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):

క్రీడల్లో రాణించాలంటే ప్రోత్సాహం అవసరం. ప్రతిభను ...ంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తే చిన్నారు... జిల్లా క్రీడాకీర్తిని వ్యాపింపజేస్తారు. ఈ విషయాన్ని ...క్కాల ద్వారకానాథ్, అతని స్నేహితులు గుర్తించారు. ...తంగా 2011లో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ...క్కాల ద్వారకానాథ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, అతని స్నేహి... వెంకటేశ్వర్లు, రాకేష్ చౌదరి, సరాబు సుబ్రహ్మణ్యం, ...ద్‌రెడ్డి, ప్రసాద్‌రావు, శేషు, సురేష్, వెంకటేశ్వర్లు, సురే...బు, శ్రీనివాసులు బృందం స్వచ్ఛందంగా ఆర్థిక నిధిని ...ర్పాటుచేసుకున్నారు. ఏటా క్రీడల దినోత్సవం సందర్భంగా ... తరఫున ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు, వారికి శిక్షణ ...న కోచ్‌లు, వెటరన్ క్రీడాకారులను సన్మానిస్తున్నారు. ...హపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ అవార్డు పేరుతో జరిగే ఈ సన్మా...ం రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపును పొందుతున్నాయి. ఏడేళ్లలో 2771 మందికి పురస్కారాలను అందజేశారు. ఎంతో ఖర్చుతో కూడిన ఈ పనిని సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏటా క్రమం తప్పకుండా నిర్వహించడం క్రీడాకారుల పాలిట వరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల గుర్తింపు

జిల్లాలో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ గల క్రీడాకారులు ఎందరో ఉన్నారు. అయితే వారిని ఆర్థికంగా, క్రీడల్లో మెళకువలు నేర్పించే శిక్షణపరంగా ఆ రోజుల్లో ప్రోత్సాహం అంతంతమాత్రంగా ఉండేది. సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏర్పాటైన తర్వాత గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించడం ప్రారంభమైంది. జిల్లా, రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించిన వారికి నగదు ప్రోత్సాహకాలతో పాటు సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. అదే విధంగా పాఠశాల స్థాయి నుంచి ఉన్నత క్రీడలను ఆడేందుకు అవసరమయ్యే పరికరాలు, ప్రత్యేక శిక్షణ శిబిరాలను నిర్వహించడంలో ఫౌండేషన్ సహాయ సహకారాలను అందజేస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు అందిస్తున్న సహాయ సహకారాల వివరాలను గోప్యంగా ఉంచడం ఫౌండేషన్ ప్రత్యేకత.



2011లో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ప్రారంభం(ఫైల్)

క్రీడాకారులకు వరం



క్రీడల్లో ప్రతిభ గల వారికి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని ఇబ్బందులే. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి ఫౌండేషన్ ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయం. మా విద్యార్థులు సైతం ఫౌండేషన్‌తో క్రీడలపరంగా అభివృద్ధి చెందారు.

– గురుప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు

అవార్డు గర్వకారణం



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం, అవార్డును అందుకోవడం గర్వకారణం. ఏటా నగదు ప్రోత్సాహక బహుమతులతో క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

– మహేష్, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు

ప్రతిభను ప్రోత్సహిస్తాం



ఏడేళ్ల క్రితం వచ్చిన ఒక మంచి ఆలోచన సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్. ఆర్థిక ఇబ్బందుల వల్ల క్రీడాభివృద్ధి ఆగిపోకూడదు. ఏ క్రీడా విభాగంలోనైనా ప్రతిభతో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన క్రీడాకారులకు ఫౌండేషన్ చేయూతనివ్వడం ఆనందంగా ఉంది.

– ముక్కాల ద్వారకానాథ్, ఎస్‌ఎస్‌ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు

భూసార పరీక్ష ఆధారంగా ఎరువు వేయాలి



ఈ వారం వ్యవసాయ సూచనలు

వరి:

- భూసార పరీక్షను బట్టి సిఫార్సు చేసిన ఎరువు వేయాలి.
- చివరి దుక్కిలో మొత్తం భాస్వరం, నత్రజనిలో 3వ వంతు వేయాలి
- భాస్వరం, భాస్వరం కలిసిన ఎరువులను పైపాటుగా వేయరాదు.
- పైరు నాటిన రోజు నుండి 40 రోజుల వరకు పొలంలో కలుపు లేకుండా జాగ్రత్త పడాలి. పైరు నాటిన 3–5 రోజుల వ్యవధిలో – బ్యూటాక్లోర్ 1.25లీ/ ఎకరానికి (లేదా) పిరటిలాక్లోర్ 0.50లీ/ ఎకరానికి (లేదా) అక్సాడయార్జిల్ 85గ్రా॥ / ఎకరానికి 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పలుచగా నీరు ఉంచి చల్లాలి.

మినుము, పెసర:

- వర్షాలు అధికంగా పడినా లేదా నీటి తడి పెట్టేటప్పుడు ఎక్కువగా నీరు నిలిచినా ఇనుపధాతు లోపం రావడానికి అవకాశం ఉన్నది.
- ఇనుపధాతు లోపం వచ్చిన మొక్కల ఆకులు లేత పసుపు రంగులో లేక తెలుపు రంగులో ఉండును.
- ఒక్కొక్కసారి ఆకులపై తుప్పు మరకలు కూడా గమనించవచ్చును.
- ఇనుపధాతు లోపం గమనించిన వెంటనే 10 లీటర్ల నీటికి 50గ్రాముల అన్నభేది + 5గ్రాముల నిమ్మ ఉప్పు + 150 గ్రా॥ యూరియా కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయవలెను.

ప్రత్తి:

- తొలి రోజులలో పంటనాశించే రసం పీల్చు పురుగుల నివారణకు మనోక్రోటోఫాస్ 1:4(ఒక భాగం మందు నాలుగు భాగములు నీళ్ళు) నిష్పత్తిలో విత్తిన 30, 45 రోజులకు కాండం మీద మందుపూత పద్ధతి పాటించాలి.

మొక్కజొన్న:

- మొక్కజొన్న 30–35 రోజుల దశ వరకు కాండం తొలిచే పురుగు సమస్య ఉంటుంది.
- కాండం తొలిచే పురుగు నివారణకు మొక్కజొన్న మొలిచిన 10–12 రోజులకు మోనోక్రోటోఫాస్ 30శాతం 320మి.లీ./ ఎకరానికి లేక కోరాంత్రనిలిప్రోల్ 18.5శాతం 60మి.లీ./ ఎకరానికి పిచికారీ చేయాలి.
- పైరు 25–30 రోజుల దశలో కార్బోప్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3.0 కిలోలు మొక్కల సుడులలో వేయాలి.

చెరకు:

- వర్షాకాలంలో పంట పొలం అధిక నత్రజని వాడకం, మురుగునీరు నిలబడిపోవడం వలన చెరకును ఆశించే పొలుసు పురుగు, దూదేకుల పురుగు, పిండినల్లి మరియు తెల్ల ఈగ ఉధృతిని గమనించి, ముదురు ఆకులను రెలచి పంట మొత్తం తడిచే విధంగా ''మలాథియాన్'' 3 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2.0మి.లీ. మందును లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

మరిన్ని వివరాలకు జిల్లాలోని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లేదా కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌ను సంప్రదించగలరు.

రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత ఫోన్ కాల్‌కు కూడా కాల్ చేయవచ్చు.

1800 425 0430

డా.కె.రాజారెడ్డి,
విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,
గుంటూరు - 522 509

సాక్షి క్లాసిఫైడ్స్

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

ధర్నాలు.. వినతులు

- సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ఎదుట ధర్నాలు

నెల్లూరు(పొగతోట): ఎస్సీ కార్పొరేషన్(2016–17) ద్వారా రుణాల మంజూరుకు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను రద్దు చేయడం దారుణమని దళిత జాయింట్ యాక్షన్ కమిటీ(డీజేఏసీ) నాయకుడు తాతపుడి జయపాల్ అన్నారు. లబ్ధిదారులకు న్యాయం చేయాలని నగరంలో సోమవారం ర్యాలీ చేపట్టి, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలను గ్రౌండింగ్ చేయకుండా రద్దు చేస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చినట్లు తెలిపారు. అనేక వ్యయ ప్రయాసలకోర్చి అభ్యర్థులు రుణాలకు ఎంపికైనట్లు తెలిపారు. వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో డీజేఏసీ నాయకులు దార్లబాబు, బి.శ్రావణ్‌కుమార్, కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న డీజేఏసీ నాయకులు



ధర్నా నిర్వహిస్తున్న సామాజికి హక్కుల వేదిక వెంకటగిరి నియోజకవర్గ కమిటీ సభ్యులు

వీఎస్ఎస్ సభ్యులకు పనులు కల్పించాలి..

వన సంరక్షణ సమితి సభ్యులకు పనులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణయ్య కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఎస్ఎస్ చైరపర్సన్‌కు రూ.5 వేలు గౌరవవేతనం చెల్లించాలన్నారు. వీఎస్ఎస్‌లో కటింగ్ ద్వారా వచ్చిన నగదును సభ్యులకు పంపిణీ చేయాలని కోరారు. వివిధ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో సీహెచ్ ప్రభాకర్, ఎ.బాలయ్య, డి.వెంకటయ్య, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయండి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పారిశుద్ధ్య కార్మికులు, వర్కర్లుగా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు రుణాలు మంజూరు చేయాలని సామాజిక హక్కుల వేదిక వెంకటగిరి నియోజకవర్గ సమితి కన్వీనర్ పి.చెంగయ్య కోరారు. ఈ మేరకు సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. రుణాలు మంజూరు చేయాలని కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ప్రలోభాలకు లోనుకాకుండా కేసులు నమోదు చేయాలి..

దళితులపై దాడులు చేసిన వారిపై ప్రలోభాలకు లోనుకాకుండా అధికారులు కేసులు నమోదు చేయాలని షెడ్యూల్ కులాలు, తెగల హక్కుల పరిరక్షణ కమిటీ నాయకుడు గురవయ్య కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.



వీఎస్ఎస్ సభ్యుల ఆధ్వర్యంలో..

భక్తి ముసుగులో బాబాల అకృత్యాలు సిగ్గుచేటు

- జనవిజ్ఞాన వేదిక నిరసన ప్రదర్శన



ప్రదర్శన నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

నెల్లూరు(అర్బన్): భక్తి ముసుగులో బాబాలు చేస్తున్న అకృత్యాలు సిగ్గుచేటని జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు పి.బుజ్జయ్య పేర్కొన్నారు. అనేక మందిపై అత్యాచారాలు చేసిన డేరా బాబా రామ్‌రహీం గుర్మీత్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని సోమవారం కార్యకర్తలు గాంధీబొమ్మ నుంచి వీఆర్‌సీ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డేరా బాబా చేసిన అకృత్యాలు లెక్కలేనన్ని ఉన్నాయని తెలిపారు. చివరికు తన వద్ద ఉండే 400 మంది మగవారికి వృషణాలు లేకుండా చేసిన ఘనుడు డేరాబాబా అన్నారు. అవినీతిని వెలికి తీసినందుకు జర్నలిస్ట్‌లను సైతం అడ్డుతొలగించుకున్నారని ఆరోపించారు. ఆధ్యాత్మిక ముసుగులో వ్యభిచారం చేయడం దారుణమన్నారు. ఆశ్రమంలో పిస్తోళ్లు, తుపాకులు ఉన్నాయంటే రాజ్యాంగాన్ని ఏ మేరకు గౌరవిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రాజ్యాంగాన్ని కాలరాస్తున్న డేరా బాబాలాంటి వారిని కఠినంగా శిక్షించేందుకు చట్టాల్లో మార్పు చేయాలని కోరారు. బాబా మద్దతుదారులు నాలుగు రాష్ట్రాల్లో దాదాపు మూడు వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను నాశనం చేస్తుంటే పాలకులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆవేదిక ఆరోగ్యసబ్ కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ శ్రీనునాయక్, నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.విద్యాచరణ్, మాదాల రాము, న్యాయవాది అంకయ్య, డాక్టర్ రాజేశ్వరరావు, శివరాం, మోహన్‌రెడ్డి, ప్రమీలమ్మ, కృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఊరేగింపులో స్వల్ప వివాదం

- దళితులకు ఇక్కట్లు

ఆత్మకూరురూరల్(ఏఎస్‌పేట): వినాయక చవితి సందర్భంగా ఆదివారం నిమజ్జన ఊరేగింపులో నెలకొన్న స్వల్ప వివాదం దళితులకు ఇక్కట్లు తెచ్చిపెట్టింది. బాధితుల వివరాల మేరకు.. ఏఎస్‌పేట మండలంలోని కుప్పురుపాడు గ్రామంలోని దళిత కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు గ్రామంలోకి చేరుకోగానే స్థానికులు తిరుమలనాయుడు, కంచర్ల శ్రీహరినాయుడు, ఇండ్లూరు వెంకటేశ్వర్లు, అశోక్, విక్రమ్, నరేష్ తదితరలు తప్పెట్ల మోతకు పశువులు బెదురుతున్నాయని, కొద్ది సేపు ఊరేగింపు ఆపాలని కోరినట్లు తెలిపారు. ఈ సమయంలో అగ్రవర్ణాలకు చెందిన వారు అక్కడకు చేరుకుని కులంపేరుతో దూషిస్తూ.. గ్రామం మీదుగా ఉత్సవం నిర్వహించడం ఏమిటంటూ నిలదీశారని తెలిపారు. దీంతో కాలనీకి చెందిన మీసాల వెంకటరమణయ్య ఫోన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారని, పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో వివాదం సద్దుమణిగినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం అనంతరం ట్రాక్టర్ డ్రైవర్‌కు గ్రామంలోకి వస్తే తమపై దాడికి పాల్పడతారని సమాచారం వచ్చిందని తెలిపారు. దీంతో దళితులు ఆత్మకూరు డీఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి దృష్టికి సమాచారం చేరవేసినట్లు పేర్కొన్నారు. దీంతో ఏఎస్‌పేట హెడ్‌కానిస్టేబుల్ ఆధ్వర్యంలో నలుగురు పోలీసులు గ్రామానికి చేరుకుని ఎలాంటి గొడవలు చోటుచేసుకోకుండా పరిస్థితిని పర్యవేక్షించారని తెలిపారు.

దుకాణాల్లో వస్తువులు లేవు!

ఈ వివాదం అనంతరం సోమవారం దళితులు పాల ప్యాకెట్లు, పచారి వస్తువుల కోసం గ్రామంలోని రెండు దుకాణాలకు వెళ్లగా సరుకులు లేవని ఒకరు, మీకు విక్రయించవద్దని గ్రామంలోని వారు తెలిపినట్లు మరొకరు దళితులకు చెప్పారు. దీంతో కాలనీకి చెందిన వెండిపల్లి నాగరాజు, సురేష్, మీసాల హరికృష్ణ, నాగేంద్ర, సురేంద్ర, వెంకటరమణయ్య ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలికి ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలను సీఐ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. కాగా ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారికి కొందరు ఫోన్ చేసి బెదిరించినట్లు బాధితులు తెలిపారు.

మండే లక్ష్మీనరసింహారావు ఆధ్యాత్మిక సత్సంగం రేపు

నెల్లూరు(బృందావనం) : ప్రముఖ పండితులు మండే లక్ష్మీనరసింహారావుచే బుధవారం ఆధ్యాత్మిక సత్సంగం నిర్వహించనున్నట్లు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ఈఓ పులికోదండరామిరెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త రత్నం జయరాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు సత్సంగంలో పాల్గొని తమ ఆధ్యాత్మిక సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

31న శ్రీకావేరి నదీ పుష్కర ప్రాశస్త్య గ్రంథావిష్కరణ సభ

నెల్లూరు(బృందావనం) :

జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన శ్రీకావేరినదీ పుష్కర ప్రాశస్త్య గ్రంథావిష్కరణ సభ జరుగనుందని సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుడ్లదొన వాసుదేవరావు, ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక ట్రంకు రోడ్డులోని టీవీఎస్ కల్యాణ సదన్‌లో గురువారం సాయంత్రం ఆరు గంటలకు జరుగుతుందన్నారు. సెప్టెంబరు 12వ తేదీ నుంచి ప్రారంభంకానున్న శ్రీకావేరి మహానది పుష్కరాలను పురస్కరించుకుని సనాతన ధార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీశంకర విద్యాలయ వేదపాఠశాల (వెదుళ్లపలి) అధ్యక్షుడు బ్రహ్మశ్రీ స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ గ్రంథరచయితగా వ్యవహరించారన్నారు.

సంచార జాతుల అభివృద్ధికి కృషి

- బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటస్వామి


సంచార జాతుల నేతలతో మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ ఈడీ

నెల్లూరు రూరల్ : జిల్లాలోని సంచార జాతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటస్వామి అన్నారు. స్థానిక బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సంచార జాతుల నాయకులతో ఈడీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచార జాతుల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన 32 ఎంబీసీ కులాలను, జిల్లాలో 11 సంచార జాతులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరిలో దొమ్మర, దాసరి, జంగం, బుడబుక్కల, కాటిపాపరి, పాముల, గంగిరెద్దుల, మొండిబండ, జోగి, పిచ్చిగుంట్ల, వీరభద్ర జాతులు ఉన్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ద్వారా వీరికి ఆర్థిక సాయంతో పాటు పలు వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇప్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సంచార జాతుల కుటుంబానికి ఐదు ఎకరాల భూమి, ఇంటి స్థలం, ప్రత్యేక గురుకుల పాఠశాల, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలు సంచార జాతుల నాయకులు ఈడీ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఈడీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో సంచార జాతుల సంఘాల నేతలు ఎగ్గిరెడ్డి రాజారత్నం, అన్నపరెడ్డి సురేష్, మునగల రమేష్, భరతకవి వెంకయ్య, పోలుబోయిన సుబ్బయ్య, తెలమేకల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడీ వెంకటరామిరెడ్డి తీరుపై ఆందోళన

- పశువైద్యశాల వద్ద సిబ్బంది, రైతుల ఆందోళన
- అవినీతి అధికారిని మార్చాలని డిమాండ్

కలిగిరి: కలిగిరి పశువైద్యశాల ఏడీ వెంకటరామిరెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని, ఆయన వ్యవహార శైలి సరిగా లేదంటూ కలిగిరి, కొండాపురం మండలాల రైతులు, కింది స్థాయి సిబ్బంది సోమవారం వైద్యశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పశువులకు వైద్యం చేయించాలంటే ఏడీని కారులో గ్రామాలకు తీసుకెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసే మందులకు కూడా నగదు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గేదె గార్భధారణ (ఎద) వ్యాక్సిన్లకు రూ.500 వసూలు చేస్తున్నారని


ఏడీ వెంకటరామిరెడ్డిని నిలదీస్తున్న రైతులు

ఆరోపించారు. రాయితీపై గేదెలు, గొర్రెలు కొనుగోలుకు.. ధ్రువీకరణ పత్రాలను అందించడానికి రూ.5వేలు డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. లంచం ఇవ్వని లబ్ధిదారులను సాకులు చూపుతూ రోజులు తరబడి తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రింది స్థాయి సిబ్బందిని గ్రామాల్లో వైద్యం చేయడానికి పంపడం లేదన్నారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న కలిగిరి, కొండాపురం మండాలాల వైద్యసిబ్బంది అక్కడకు చేరుకున్నారు. వారు కూడా రైతులతో కలసి ఆందోళన చేపట్టారు. ఏడీ వేధింపులతో తాము గ్రామాల్లో సక్రమంగా వైద్యసేవలు అందించలేకపోతున్నమన్నారు. 'మీ సర్వీసు రికార్డులు నా చేతుల్లో ఉంటాయి' అంటూ బెదిరిస్తున్నారన్నారు. ఏడీని మార్చకపోతే తామంతా సాముహికంగా సెలవులు పెడతామన్నారు.

పూర్తి స్థాయిలో విచారణ

రైతులు, సిబ్బంది ఆందోళన విషయం పశుసంవర్ధకశాఖ జేడీ దృష్టికి వెళ్లింది. కావలి డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లును కలిగిరికి పంపి విచారణకు ఆదేశించారు. రైతులు, సిబ్బందితో మాట్లాడిన డీడీ వైద్యశాలలో స్టాకు వివరాలను, రికార్డులను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

వినికిడి లోపాన్ని నిర్లక్ష్యం చేయొద్దు


వినికిడి పరికరం అందజేస్తున్న నుడా చైర్మన్

నెల్లూరు(బారకాసు) : వినికిడి లోపం ఉన్నట్లు గుర్తిస్తే నిర్లక్ష్యం చేయకుండా తగిని చికిత్స పొందాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. నగరంలోని సండేమార్కెట్ సమీపంలో ఉన్న హర్ష హియరింగ్ కేర్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆసెంటర్‌లో పేదలకు ఉచితంగా వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటంరెడ్డి మాట్లాడుతూ పుట్టిన వారంలోపు శిశువుల్లో వినికిడి లోపాన్ని గుర్తించాలని లేని పక్షంలో వారు మిగితా పిల్లల్లా మాట్లాడలేరన్నారు. కార్యక్రమంలో కేర్ అధినేత, ఆడియాలజిస్ట్ హర్షవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకుడు కైలాసం ఆదిశేషారెడ్డి, టీడీపీ నేత యశ్వంత్‌సింగ్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

నెల్లూరు(పొగతోట) : నగరంలో జరుగుతున్న డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర మేయర్ అబ్దుల్‌అజీజ్ అన్నారు. సోమవారం 11వ డివిజన్ రాయపుపాళెం రోడ్డు నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు సీసీ డ్రైనేజీ కాలువల నిర్మాణానినికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్లు మాదాల ధనమ్మ, రాజానాయుడు, మల్లికార్జునయాదవ్, నాయకులు నన్నేసాహెబ్ పాల్గొన్నారు.

రూ.14 లక్షలతో డ్రైన్ పనులు


సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే

నెల్లూరు(టౌన్) : 5వ డివిజన్ పరిధిలోని కేతానగర్, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో రూ.14 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జి ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కార్పొరేటర్లు మామిడాల మధు, పొత్తూరు శైలజలతో కలిసి ఆయన డివిజన్‌లో ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు రాంబాబు, ప్రసాద్, వెంకటరమణ, కుమార్ పాల్గొన్నారు.

బాలభవన్ ఆధ్వర్యంలో గిడుగు జయంతి



నెల్లూరురూరల్ : స్థానిక పొదలకూరు రోడ్డులోని పొగాకు గార్డెన్స్‌లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో బాలభవన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ కవి గిడుగు రామ్మూర్తి పంతులు 125వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలుత గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, ఉపాధ్యాయులు, ప్రమీల, లక్షణరావు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలకు పండుగలు ప్రతిబింబాలు


రామనగర్‌లో పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య


ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి


చుండూరువారివీధిలో గణనాథుడికి పూజలు చేస్తున్న దృశ్యం

నెల్లూరు(బృందావనం) :

సంస్కృతి, సంప్రదాయాలకు పండగలు, రంగవల్లులు ప్రతిబింబాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగర పరిధిలోని కాకర్లవారివీధి, ఆచారివీధి, క్రాంతినగర్, సప్తగిరి లేఅవుట్ తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లుచేసిన గణనాథుల విగ్రహాలను ఎమ్మెల్యే సోమవారం సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. సప్తగిరి లేఅవుట్‌లో నిర్వహించిన ముగ్గులపోటీల్లో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేషన్ విప్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, వేలూరు మహేష్, సప్తగిరి శ్రీనివాసులురెడ్డి, చిన్న కొండారెడ్డి, పెద్దకొండారెడ్డి, గొడ్లవేటి వెంకటరామయ్య, కృష్ణారెడ్డి, ఆనంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

• రూరల్‌ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రత్యేక పూజలు

నెల్లూరు సిటీ : నగరంలోని రెండో పట్టణ పట్టణ పోలీస్ సమీపంలో ఉన్న చుండూరువారి వీధిలో వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. 25వ తేదీ నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు నరసింహా, రాజా, విజయ్, కృష్ణ, వెంకటేష్, జయ, చంటి, కల్యాణ్, మణి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నెల్లూరు(అర్బన్) : స్థానిక బుజబుజనెల్లూరు – శ్రీరామ్‌నగర్‌లోని ఆరోవీధిలో వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా నాలుగోరోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజారి విశ్వనాథం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ డీఓ నల్లబోతుల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఐదురోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం ఉట్టి కొట్టే కార్యక్రమం జరుగుతుందన్నారు. నిర్వాహకులు మూర్తి, కామాక్షమ్మ పాల్గొన్నారు.

• **నెల్లూరు(బృందావనం) :** స్టోన్‌హౌస్‌పేట పప్పులవీధిలోని శ్రీసిద్ధివిఘ్నేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ప్రసన్నగణపతికి పూలదర్బార్, ఊంజల్‌సేవ జరిగింది. అర్చకులు మాచవోలు రాజశేఖరశాస్త్రి, మాచవోలు కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి.


వినాయకస్వామి కమిటీ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లో అన్నదానం


శ్రీసిద్ధివిఘ్నేశ్వరాలయంలో స్వామివారి పూలదర్బార్‌సేవ


నిమజ్జనోత్సవంలో యువకుల కోలాహలం

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

నెల్లూరు రూరల్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని మాజీ మంత్రి, రూరల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవరపాళెం పంచాయతీలో వనం–మనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలుత గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నరసింహకొండకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. విజయ డైయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనం జయకుమార్‌రెడ్డి, హరిబాబు యాదవ్, వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, హరిశివారెడ్డి, రాంగోపాల్ పాల్గొన్నారు.



వనం - మనం ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం



వృక్ష విలాపం

పర్యావరణాన్ని కాపాడాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. వనం – మనం కార్యక్రమాలు చేపట్టింది. అయితే అందుకు విరుద్ధంగాచిల్డ్రన్స్‌పార్క్‌లో 15 రోజుల క్రితం పార్కులోని వాకర్స్ ట్రాక్ పడమటి దిశగా ఉన్న 15 అడుగుల నేరేడు చెట్లు, మూడేళ్ల కాలం నాటి వేపచెట్లు, పామాయిల్ చెట్లను పోలిన అరుదైన జాతి భారీ వృక్షాలను నరికివేశారు. ఉదయం, సాయంత్రం వాకర్స్ ట్రాక్‌పై నడిచే వృక్ష ప్రేమికులు చెట్ల నరికివేతను తప్పుపడుతున్నారు. *– నెల్లూరు(వేదాయపాళెం)*

దుప్పట్ల పంపిణీ

నెల్లూరు(బృందావనం) : సినీ నటుడు పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా పవన్ కల్యాణ్ యువత ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. స్థానిక బాలాజీనగర్ మెయిన్‌రోడ్డులోని శ్రీవినాయకుని గుడివద్ద సోమవారం జరిగిన సేవ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ యువత నాయకులు అనిల్, అరవింద్, మనోజ్, వెంకీ, చంద్ర, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాస్మోటిక్స్ చార్జీలను విడుదల చేయాలి

నెల్లూరు(టౌన్) : సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్స్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ అధ్యక్షుడు షారూఖ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎస్‌ఎఫ్‌ఐ రూరల్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడునెలలు దాటుతున్నా ఇప్పటికీ పైసా కూడా విడుదల చేయలేదన్నారు. జిల్లాలో సుమారు రూ.33 లక్షల మేర బకాయిలు ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్‌ఎస్, నందికొట్కూరు



REAL NUMBERS

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r,\ o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as

$x = p_1p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer


11) e 12) b 13) b 14) c 15) c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి




దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భలే!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



అథ్లెటిక్స్ పోటీల విజేత కాసర్‌గోడ్

ముగిసిన 28వ రీజనల్ అథ్లెటిక్స్ పోటీలు



గెలుపొందిన విద్యార్థులతో జేసీ-2, ప్రిన్సిపల్



పరుగుపందెంలో పాల్గొన్న విద్యార్థులు

మర్రిపాడు(ఆత్మకూరు) : జిల్లాలోని మర్రిపాడు మండలంలో ఉన్న కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన 28వ అథ్లెటిక్స్ పోటీల్లో కాసర్‌గోడ్ క్లష్టర్ జట్టు విజేతగా నిలిచింది. విద్యాలయంలో 26వ తేదీ నుంచి జరుగుతున్న 28వ రీజనల్ అథ్లెటిక్స్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీలకు దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని 73 నవోదయ విద్యాలయాలకు చెందిన 471 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడలను ఎనిమిది క్లష్టర్లుగా విభజించారు. ఆదిలాబాద్, బళ్లారి, కాసర్‌గోడ్, కొట్టాయం, మైసూర్, పుదుచ్చేరి, షిమోగా, పశ్చిమ గోదావరి క్లష్టర్లు ఇందులో ఉన్నాయి. సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ -2 వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు ప్రధానం కాదని, క్రీడా స్ఫూర్తే ముఖ్యమన్నారు. రీజనల్ స్థాయిలో గెలిచిన 83 మంది విద్యార్థులు పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని రాణించాలని ఆకాక్షించారు. నవోదయ విద్యాలయాలు విద్యార్థులకు వరమని తెలిపారు. వీటిలో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జాతీయస్థాయితో పాటు అంతర్జాతీయస్థాయిలో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా నవోదయ ప్రిన్సిపల్ కేకే సురేష్‌బాబు, కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌పీ రాజన్, గండిపాళెం రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్, జావెలిన్ త్రో, షార్ట్‌పుట్, హమ్మర్‌త్రో, నడక, క్రాస్‌కంట్రీ, హార్డిల్స్, పోల్ వాల్ పోటీలు 96 ఈవెంట్‌లుగా జరిగాయి. ఇందులో కాసరగోడ్ క్లష్టర్ విద్యార్థులు 184 పాయింట్లు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. కొట్టాయంకు చెందిన విద్యార్థులు 167 పాయింట్లు సాధించి ద్వితీయస్థానం, బళ్లారికి చెందిన విద్యార్థులు 157 పాయింట్లు సాధించి తృతీయస్థానంలో నిలిచారు.

ఆదిలాబాద్‌కు చెందిన విద్యార్థులు 150 పాయింట్లతో 4వ స్థానం, పుదుచ్చేరి విద్యార్థులు 130 పాయింట్లతో 5వ స్థానం, షిమోగాకు చెందిన విద్యార్థులు 125 పాయింట్లతో 6వ స్థానం, పశ్చిమ గోదావరికి చెందిన విద్యార్థులు 42 పాయింట్లతో 7వ స్థానం, మైసూర్‌కు చెందిన విద్యార్థులు 34 పాయింట్లతో సాధించి 8వ స్థానంలో నిలిచారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్-2 వెంకటసుబ్బారెడ్డి ప్రశంసాపత్రాలను అందజేశారు.

క్రీడా దినోత్సవ ర్యాలీ, పోటీలు నేడు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ క్రీడల దినోత్సవ వేడుకల్లో భాగంగా స్పోర్ట్స్ ర్యాలీని, క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించనున్నట్లు డీఎస్‌డీఓ పీవీ రమణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు నెల్లూరులోని కేవీఆర్ పెట్రోల్‌బంకు సెంటర్ నుంచి స్టేడియం వరకు స్పోర్ట్స్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం అండర్-16 బాలబాలికలకు హాకీ, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో పోటీలు జరుపుతున్నట్లు వెల్లడించారు.

2న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

వెంకటాచలం(సర్వేపల్లి) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని సర్వేపల్లిలో వచ్చే నెల 2వ తేదీన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడపాల ఏడుకొండలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్‌ను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తామని తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.700 చెల్లించి తమ టీంను నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంట్రీ ఫీజు చెల్లించేందుకు ఆర్గనైజర్లు బల్లి కిశోర్‌కుమార్ 9010676014, దూడల రాజా 9703446546 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

నెల్లూరు(సెంట్రల్) : జిల్లాలోని వస్త్ర వ్యాపారులకు జీఎస్టీపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియోషన్ జిల్లా అధ్యక్షుడు నాగసూరి కామేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని ఆచారివీధిలో ఉన్న క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఈ సదస్సు జరుగుతుందని, జీఎస్టీ జాయింట్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. వస్త్ర వ్యాపారులు పాల్గొనాలని కోరారు.

వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

నెల్లూరు రూరల్ : నెల్లూరులోని ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో జలవనరుల శాఖ మెయింటెనెన్స్ ప్రాజెక్ట్స్ వర్కర్స్ అండ్ సిబ్బంది (వర్క్‌చార్జ్‌డ్) అసోసియేషన్, సర్కిల్ బ్రాంచ్ కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా కానుబోయిన సుధాకరరావు, అధ్యక్షుడిగా చిన్నయ్య, సహాధ్యక్షుడిగా మస్తానయ్య, ఉపాధ్యక్షులుగా రామబ్రహ్మం, కృష్ణయ్య, కార్యదర్శులుగా డీవీ కృష్ణయ్య, మల్లికార్జునరావు, సంయుక్త కార్యదర్శిగా షేక్ చాన్‌బాషా, కూర్మయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల పదవీ విరమణ చేసిన అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సంజీవయ్య, ఏఈగా పదోన్నతి పొందిన కేవీఆర్ ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ వర్క్‌చార్జ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు.



పదవీ విరమణ చేసిన సంజీవయ్యను సన్మానిస్తున్న అసోసియేషన్ నేతలు

రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, అమరావతి కృష్ణారెడ్డి

నెల్లూరు(బృందావనం) : సినీ నటుడు సుమన్ పుట్టినరోజును పురస్కరించుకుని నెల్లూరులోని పురమందిరంలో సోమవారం అఖిలభారత సుమన్‌యువసేన అధ్యక్షుడు అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో రిషి జైదీప్‌ధార్మిక ట్రస్ట్ పర్యవేక్షణలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ను హోంగార్డ్ డీఎస్పీ శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. జీవితంలో ఎదిగేందుకు క్రీడలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, 25 కళాసంఘాల గౌరవాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు క్రీడారంగాన్ని ప్రోత్సహించాలన్నారు. టీడీపీ జిల్లా నాయకులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అన్వర్‌బాషా, నిర్వాహకులు అబ్దుల్‌రషీద్ మాట్లాడారు. కటా,కుమిటే విభాగాల్లో విజేతలకు సెప్టెంబరు 17న నెల్లూరు పురమందిరంలో నటుడు సుమన్‌ద్వారా బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మనీఈజ్‌హనీ సినిమా డైరెక్టర్ జనార్ధన్, మళయాళీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.కె.నందకుమార్, కరాటేమాస్టర్లు విజయ్ భరద్వాజ్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో రికార్డులు స్వాధీనం

నెల్లూరు(వేదాయపాళెం) : నెల్లూరు అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కొండాయపాళెం-1, 2 కేంద్రాలు, ఆనంద్‌నగర్ దళితవాడ, నక్కలగుంట, అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ ఇంగ్లిష్ బోధన ఉన్నప్పటికీ పిల్లల సంఖ్య తక్కువగా ఉండడం, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పీడీ ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో తనిఖీలు నిర్వహించినప్పుడు ఆనంద్‌నగర్, నక్కలగుంట కేంద్రాల నిర్వహణపై పీడీ అసంతృప్తి వ్యక్తంచేశారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో నాలుగు కేంద్రాల కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. కేంద్రాల్లోని పలు రికార్డులను పీడీ స్వాధీనం చేసుకున్నారు. కాగా నెల్లూరు అర్బన్ ఇన్‌చార్జి సీడీపీఓ శేషుకుమారి నగరంలోని కోటమిట్టలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

నిమజ్జనానికి తరలిన బొజ్జగణపయ్యలు



శివాజీసెంటర్‌లో విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న బీజేపీ నాయకులు, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు



దేవతామూర్తుల వేషధారణలు

నెల్లూరు(బృందావనం) : వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరులోని గాంధీబొమ్మ సమీపంలోని శివాజీసెంటర్, చిన్నబజార్‌లోని రాణాప్రతాప్‌సెంటర్, శివప్రియహోటల్ సమీపంలో తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ గణనాథులు సోమవారం రాత్రి నిమజ్జనోత్సవానికి తరలారు. నాలుగురోజులు పూజలందుకున్న ఏకదంతుడిని ఆయా ప్రాంతాల నిర్వాహకులు విక్రమ సింహపురి గణేష్‌ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అట్టహాసంగా పెన్నా నదికి తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన దేవతామూర్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

- గాంధీబొమ్మ సమీపంలోని శివాజీసెంటర్‌లో వినాయకుని లడ్డూను వేలంలో ఏకొల్లు రామిరెడ్డి రూ.45 వేలకు దక్కించుకున్నారు. బీజేపీ నాయకులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, పి.సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.
- చిన్నబజార్‌లోని రాణాప్రతాప్ సెంటర్‌లో వినాయకునిలడ్డూను చింతాలసోదరులు రూ.40 వేలకు దక్కించుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సహ ప్రాంత ప్రచారక్ బయ్యావాసు, నగర్ కార్యవాహ కొండపల్లి శ్రీకాంత్, చింతాల మల్లిక, మదన, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



రాణాప్రతాప్ సెంటర్‌లో వేలంపాటలో లడ్డు దక్కించుకున్న చింతాల సోదరులు



మల్లాంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం

మహిమాన్వితుడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

- శిల్పకళకు ఆదర్శం మల్లాం సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయం
- ఈ నెల 31 నుంచి బ్రహ్మోత్సవాలు

చిట్టమూరు:

మండలంలోని మల్లాంలో స్వయంభువుగా కొలువైన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ప్రాచీన శిల్పకళకు ఆదర్శంగా నిలుస్తోంది. మల్లాంలో ఏడో శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయం శిల్పుల ప్రావీణ్యతకు అద్దం పడుతోంది. చోళ రాజు పాండ్యభూపతి నిర్మించగా, 11వ శతాబ్దంలో కుళుత్తోంగుడు అభివృద్ధి చేశారు. ఆలయంలో విఘ్నేశ్వరుడు, కోమలేశ్వరుడు, కాలభైరవుడు, కామాక్షిదేవి, వల్లీ దేవసేన, నటరాజు, విష్ణువు, చండికేశ్వరుడు విగ్రహాలు శిల్పుల కళకు ప్రతీకగా నిలిచాయి. ఆలయ ప్రాంగణంలో స్వామివారి శతస్తంభ కల్యాణ మండపానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ మండపాన్ని కంచికి చెందిన తండ్రీకొడుకులు ఆర్ముగంస్వామి, కుమారస్వామి నిర్మించారు. భారత, భాగవత, రామాయణ ఇతిహాసాలను చిత్రీకరించి అత్యంత రమణీయంగా చెక్కారు. శిల్పి కుమారుడు తంజావూరులోని తన ప్రియురాలికి ఈ శత స్తంభ కల్యాణ మండపాన్ని చూపేందుకు ఓ అర్ధరాత్రి అశ్వాలకు ఆయువు పోసి తూర్పు వైపునకు మరలి ఉన్న మండపాన్ని దక్షిణం వైపునకు మరల్చి కదిలిపోయే సమయంలో గమనించిన తండ్రి ఆర్ముగంస్వామి అశ్వాల ముందర కాళ్లు నరికి, కొడుకును చంపి తానూ ఆత్మహత్య చేసుకుంటాడని ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తోంది. అందుకే మల్లాం గ్రామానికి తిరుగుడు మల్లాం అని కూడా పేరొచ్చింది. ఈ ఆలయం నిర్మించడానికి దారి తీసిన పరిస్థితులను తెలిపేలా ఆలయ గోడలపై దేవనాగరిక లిపితో 240 శాసనాలను చెక్కించారు.



సుబ్రహ్మణ్యేశ్వరుడు

కొడిముద్ద ప్రసాదం తీసుకుంటే సంతానం

సంతానం లేని వారు ధ్వజారోహణం రోజున కొడిముద్ద ప్రసాదం తీసుకుంటే వారికి తప్పక సంతానం కలుగుతుందని ప్రగాఢ నమ్మకం. తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి కొడిముద్దను స్వీకరిస్తారు. ఆలయ శత స్తంభ కల్యాణ మండపంలో వివాహాలు చేసుకున్న దంపతులు సుఖసంతోషాలతో ఉంటారని భక్తుల నమ్మకం. ఆలయంలో కుజదోష నివారణ పూజలు చేయడం వల్ల దోషం పూర్తిగాపోతుందని చరిత్ర చెప్తోంది.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్ట్ 31న విఘ్నేశ్వర పూజతో అంకురార్పణ, సెప్టెంబర్ 1న ధ్వజారోహణం, 5న ఫలాభిషేకం, నందిసేవ, 6న రథోత్సవం, 8న కల్యాణ రాయభారం, 9న కల్యాణం, తలంబ్రాలు, 10న వసంతోత్సవం, 11న అలకలతోపు, 12న ఏకాంతసేవను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రమణారెడ్డి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పాపారెడ్డి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.

ధ్యాన్‌చంద్‌కు కళా నీరాజనం

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు శివగిరికాలనీకి చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయిని, కళాకారిణి పార్వతి అగ్గిపుల్లతో సూక్ష్మ హాకీ స్టిక్, బంతి నమూనాలను తీర్చిదిద్దారు. కళాత్మకంగా అగ్గిపుల్లలను కట్‌చేసి హాకీ స్టిక్‌గా, బంతిగా ఫెవిక్విక్‌తో తీర్చిదిద్దానన్నారు. నాలుగు సెంటీమీటర్ల హాకీ స్టిక్, మూడు సెంటీమీటర్ల వ్యాసంలో బంతిని తయారుచేసేందుకు మూడు గంటల సమయం పట్టిందని తెలిపారు.

– నెల్లూరు(బృందావనం)



అగ్గిపుల్లలతో తీర్చిదిద్దిన హాకీ స్టిక్, బంతి

అయ్యో.. పాపం

- దివ్యాంగుల జంటకు బతుకు భారం
- ఉపాధి కల్పించి ఆదుకోవాలని వినతి

గూడూరు:

వాళ్లిద్దరూ దివ్యాంగులు.. భర్తకు చూపులేకపోగా.. భార్యకు కాలుచచ్చుబడి సక్రమంగా నిలబడలేని పరిస్థితి. అయినా చూపులేని భర్తకు తానే ఆసరాగా ఉంటూ, అతనికి అవసరమైన అన్నీ సపర్యలు చేస్తూ.. కాలు వంకరైనా పనులకెళ్లి భర్త పింఛన్‌కు తోడు తన సంపాదనను జోడించి బతుకు బండిని లాక్కొస్తున్నారు. ఈ మొత్తంతో పచ్చడి మెతుకులతో సరిపెట్టుకుంటూ బిడ్డను చదివించుకోలేక పడరాని కష్టాలు పడుతూ జీవనపోరాటం సాగిస్తున్నారు.
గూడూరు పట్టణంలోని ఎగువవీరారెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన జయరామయ్య, హైమావతి పెద్ద కుమారుడు పల్లం వెంకటేశ్వర్లుకు చిన్నతనం నుంచే కంటిచూపు సక్రమంగాలేదు. వెంకటేశ్వర్లుకు పదో తరగతి వరకూ కొంత మేర కంటి చూపు ఉండగా, పరీక్షను అటెండర్‌తో రాయించాల్సి ఉండింది. అప్పట్లో ఎంఈఓ అందుకు అంగీకరించగా, ప్రిన్సిపల్ అంగీకరించకపోవడంతో అంతటితో చదువును ఆపేయాల్సి వచ్చింది. అప్పటి నుంచి చూపు పూర్తిగా దెబ్బతినింది. బాలాయపల్లి మండలం జయంపు గ్రామానికి చెందిన వెంకటరత్నమ్మ పెద్ద మనస్సుతో చూపులేదని తెలిసీ వెంకటేశ్వర్లును వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం వారికి చైత్ర అనే నాలుగేళ్ల కుమార్తె ఉంది. ఈ క్రమంలో చిన్నారిని బడికి కూడా పంపే పరిస్థితి లేక వెంకటేశ్వర్లు దంపతులు పడరాని పాట్లు పడుతున్నారు.

దరఖాస్తు చేసుకుంటున్నా ప్రయోజనం శూన్యం

వెంకటేశ్వర్లు 2002 నుంచే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నారు. అప్పట్లో సీనియార్టీ, వికలత్వ పరిస్థితిని బట్టి ఆ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారని, ప్రస్తుతం తనకు 36 ఏళ్లు వచ్చినా ఏ పోస్టూ రాలేదని వెంకటేశ్వర్లు వాపోయారు. భార్య వెంకటరత్నమ్మకు కాలు చచ్చుబడిపోయినా, పదో తరగతి వరకు చదివారు. ఆమె 2008 నుంచి దివ్యాంగుల కోటాలో పూర్తి చేసే పోస్టులకు దరఖాస్తు చేస్తూనే ఉన్నా ప్రయోజనం మాత్రం లేదు. గతంలో కలెక్టర్‌గా జానకి ఉన్న సమయంలో సీనియార్టీ ప్రాతిపదికన ఉద్యోగాలిచ్చారని, కానీ ఇప్పటి కలెక్టర్ మాత్రం ప్రతిభ ఉంటేనే ఇస్తామంటున్నారని వాపోయారు. తమ దయనీయ పరిస్థితిని చూసి ఒకరికి చిన్నపాటి ఉద్యోగమిచ్చినా జీవితాంతం రుణపడి ఉంటామని ఆ దంపతులు కంట తడిపెడుతూ విజ్ఞప్తి చేస్తున్నారు.



కుమార్తెతో వెంకటేశ్వర్లు, వెంకటరత్నమ్మ

ఊడల మర్రి @ వందేళ్లు

- గండవరం గ్రామానికి ల్యాండ్ మార్క్

కొడవలూరు:

వందేళ్ల నాటి ఊడలమర్రి గ్రామంలోని చిన్నారులకు ఊయలగా, గ్రామానికి ల్యాండ్ మార్క్‌గానూ ఉపయోగపడుతోంది. గండవరం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఈ ఊడల మర్రి వందేళ్ల నాటిదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో తొమ్మిది దశాబ్దాల వయస్సున్న వారికి ఊహ తెలిసినప్పటి నుంచే ఇక్కడ మర్రి చెట్టు ఉందట. ఇది గ్రామ ప్రధాన కూడలిలో ఉండటంతో ఊడలమర్రి నుంచి ఫలానా దిక్కుకు వెళ్లాలని సూచిస్తుంటారు. ఊడలు నేలకు తగులుతూ ఉండటంతో గ్రామంలోని చిన్నారులు వీటిని ఊయలగా ఉపయోగిస్తున్నారు. ఏ సమయంలో చూసినా ఈ చెట్టు వద్ద పదుల సంఖ్యలో చిన్నారులు సందడి చేస్తుంటారు. పాఠశాల సమయాల్లో మినహా ఈ చెట్టు ఊడలు ఖాళీగా ఉండటం అరుదు.




వందేళ్లు నిండిన ఊడల మర్రి



ఊడలతో ఊగుతూ ఆనందిస్తున్న చిన్నారులు

నేడు జాతీయ క్రీడల దినోత్సవం

క్రీడాకారులతో ఆడుకుంటున్నారు





- పేరుకే కొత్తపాలసీలు
- డీఎస్‌ఏలో నిస్తేజం
- అసోసియేషన్లలో వర్గపోరు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయతీ. క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ధ్యాన్‌చంద్ సుపరిచితుడు. అనేక కష్టనష్టాలకోర్చి జాతీయ క్రీడ హాకీ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. జర్మనీ తరపున ఆడాలన్న అడాల్ఫ్ హిట్లర్ కోరికను సున్నితంగా తోసిపుచ్చి దేశభక్తిని చాటారు. ఆయన జయంతి సందర్భంగా జాతీయ క్రీడల దినోత్సవాన్ని మంగళవారం దేశవ్యాప్తంగా జరుపుకొంటున్నాం. జిల్లా క్రీడా పరిస్థితులపై సమీక్షించుకోవడం ద్వారా క్రీడాస్ఫూర్తికి పునరంకితం కావాల్సిన అవసరం ఉంది.

అసోసియేషన్ల వింత పోకడ

గతంలో క్రీడాకారులు తక్కువ సంఖ్యలో ఉండేవారు. ప్రస్తుతం క్రీడాకారుల సంఖ్య పెరిగినా, వాసి తగ్గింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని క్రీడాభివృద్ధిని సాధించాల్సిన క్రమంలో ప్రభుత్వ విధానాలు, అసోసియేషన్ల విపరీత తీరుతెన్నులతో వర్ధమాన క్రీడాకారులతో ఆడుకుంటున్నాయి. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు కొత్త పాలసీలను తీసుకొస్తోంది. ఆ పాలసీల్లో పేరు మాత్రమే కొత్త కాగా, మిగిలిన విధానమంతా పాతదే. పంచాయత్ యువ క్రీడా ఔర్ ఖేల్ అభియాన్(పైకా), రాజీవ్‌గాంధీ ఖేల్ అభియాన్(ఆర్జీకేఏ), ప్రస్తుతం ఖేలో ఇండియా.. ఇలా పాలసీ పేర్లను మార్చడం తప్పితే క్రీడల్లో పురోగతి ఏ మాత్రం కనిపించడం లేదు.

అసోసియేషన్లలో వర్గపోరు

జిల్లాలో వివిధ క్రీడల అభివృద్ధికి సుమారు 47 అసోసియేషన్లు నమోదై ఉన్నాయి. అయితే వర్గపోరుతో 3, 4 గ్రూపులుగా తయారయ్యాయి. క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఈ అసోసియేషన్లు తమ ఆధిపత్యం కోసం చేసే యత్నాల్లో ప్రతిభ గల క్రీడాకారులు బలైపోతున్నారు. అసోసియేషన్లను నియంత్రించాల్సిన ఒలంపిక్ అసోసియేషన్లో సైతం ఇదే తంతు కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. క్రీడా ప్రాధికార అభివృద్ధి సంస్థ, కోచ్‌లు, అసోసియేషన్లు సాధారణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో పూర్తిగా విఫలమయ్యాయని చెప్పకతప్పదు. జాతీయ క్రీడా దినోత్సవానికి ఒక్క రోజు ముందుగా స్టేడియంలో పోటీలను నిర్వహిస్తున్నామని ప్రకటన ఇవ్వడమే ప్రభుత్వ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. జిల్లాలో క్రీడలకు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

పేర్లకే పరిమితం.. నిస్తేజంగా డీఎస్‌ఏ

జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ(డీఎస్‌ఏ) క్రీడలను అభివృద్ధి చేయడంలో, మౌలిక వసతుల కల్పనలో నిస్తేజంగా మారింది. మౌలిక వసతుల కల్పనకు ఆయా సంస్థలకు ఇవ్వడం, వాటిపై డీఎస్‌ఏకు పట్టులేకపోవడం ప్రధాన ప్రతిబంధకంగా మారుతోంది. గ్రామ పంచాయతీ స్థాయిలో పాఠశాలల్లో మైదానాలను రూపొందించే పనులను ఉపాధి హామీ పథకం ద్వారా డ్వామా శాఖకు అప్పగించారు. శాప్, డ్వామాల మధ్య సమన్వయం లేకపోవడంతో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటోంది. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల రూ.2.5 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినా, ఒక్క మైదానాన్ని కూడా ఆడేందుకు అనువుగా రూపొందించలేదు. మౌలిక వసతుల కల్పనలో ప్రచారార్భాటం తప్ప క్రీడాకారులకు ఏ విధంగా ఉపయోగపడటంలేదని సీనియర్ క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. మౌలిక వసతుల కల్పనను ప్రభుత్వం ఆయా శాఖలకు అప్పగించడంతో డీఎస్‌ఏ అధికారులు ఆ పనుల తీరుతెన్నులను పరిశీలించడానికి తప్ప పర్యవేక్షించడానికి ఏ మాత్రం ఆస్కారం ఉండటంలేదు. ఏడాదిలో వివిధ విభాగాల్లో 20 మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. అయితే వీరికి కేవలం స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల్లో ప్రశంసపత్రాలను ఇచ్చి సరిపెట్టారు. అవసరానికి అనుగుణంగా కోచ్‌ల నియామకం జరగకపోవడంతో క్రీడాభివృద్ధి కుంటుపడుతోంది. అవసరానికి మించి గ్రౌండ్స్‌మెన్, వాచ్‌మెన్లు, తదితర ఉద్యోగులను అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమించడం చర్చనీయాంశమైంది. పనులను చేయాల్సిన డ్వామా, ఏపీఈడబ్ల్యూఐడీసీ లాంటి సంస్థలు ఏ మేరకు పనులు చేశారో ప్రశ్నించే వారే కరువైపోతున్నారు. దీంతో క్రీడా మౌలిక సదుపాయాలు నత్తనడకన సాగుతున్నాయి.

అంతా ప్రచారార్భాటమే..

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో మినీ స్టేడియం, అనంతరం నియోజకవర్గానికి ఓ స్టేడియాన్ని నిర్మిస్తామని ప్రకటించింది. తర్వాత ప్రతి పాఠశాలలో మైదానాలను అభివృద్ధి చేస్తామని, క్రీడా వికాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రచారం చేస్తోంది. ప్రతి ఆటకు అకాడమీలను ఏర్పాటు చేస్తామని ప్రచారార్భాటం చేస్తోంది. తాజాగా జిల్లాలో అకాడమీల ఏర్పాటుకు సన్నాహాలు పూర్తయ్యాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పే మొగళ్లపాళెం క్రీడా కాంప్లెక్స్ పనులు ఇంతవరకూ ప్రారంభం కాకపోవడం గమనార్హం.



ఆడేందుకు అనువుగా లేని మైదానం

ప్రోత్సాహ సిరి.. సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్

- జిల్లా క్రీడాకారులకు వరం
- ఏడేళ్లలో 2771 మందికి అవార్డులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):

క్రీడల్లో రాణించాలంటే ప్రోత్సాహం అవసరం. ప్రతిభను గుర్తించి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తే చిన్నారులు జిల్లా క్రీడాకీర్తిని వ్యాపింపజేస్తారు. ఈ విషయాన్ని ముక్కాల ద్వారకానాథ్, అతని స్నేహితులు గుర్తించారు. ఫలితంగా 2011లో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ముక్కాల ద్వారకానాథ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, అతని స్నేహితులు వెంకటేశ్వర్లు, రాకేష్ చౌదరి, సరాబు సుబ్రహ్మణ్యం, వినోద్‌రెడ్డి, ప్రసాద్‌రావు, శేషు, సురేష్, వెంకటేశ్వర్లు, సురేష్‌బాబు, శ్రీనివాసులు బృందం స్వచ్ఛందంగా ఆర్థిక నిధిని ఏర్పాటుచేసుకున్నారు. ఏటా క్రీడల దినోత్సవం సందర్భంగా జిల్లా తరపున ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌లు, వెటరన్ క్రీడాకారులను సన్మానిస్తున్నారు. సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ అవార్డు పేరుతో జరిగే ఈ సన్మానాలు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపును పొందుతున్నాయి. ఏడేళ్లలో 2771 మందికి పురస్కారాలను అందజేశారు. ఎంతో ఖర్చుతో కూడిన ఈ పనిని సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏటా క్రమం తప్పకుండా నిర్వహించడం క్రీడాకారుల పాలిట వరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.


గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల గుర్తింపు

జిల్లాలో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ గల క్రీడాకారులు ఎందరో ఉన్నారు. అయితే వారిని ఆర్థికంగా, క్రీడల్లో మెళకువలు నేర్పించే శిక్షణపరంగా ఆ రోజుల్లో ప్రోత్సాహం అంతంతమాత్రంగా ఉండేది. సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏర్పాటైన తర్వాత గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించడం ప్రారంభమైంది. జిల్లా, రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించిన వారికి నగదు ప్రోత్సాహకాలతో పాటు సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. అదే విధంగా పాఠశాల స్థాయి నుంచి ఉన్నత క్రీడలను ఆడేందుకు అవసరమయ్యే పరికరాలు, ప్రత్యేక శిక్షణ శిబిరాలను నిర్వహించడంలో ఫౌండేషన్ సహాయ సహకారాలను అందజేస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు అందిస్తున్న సహాయ సహకారాల వివరాలను గోప్యంగా ఉంచడం ఫౌండేషన్ ప్రత్యేకత.



2011లో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ప్రారంభం(ఫైల్)

క్రీడాకారులకు వరం



క్రీడల్లో ప్రతిభ గల వారికి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని ఇబ్బందులే. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి ఫౌండేషన్ ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయం. మా విద్యార్థులు సైతం ఫౌండేషన్‌తో క్రీడలపరంగా అభివృద్ధి చెందారు.

– గురుప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు

అవార్డు గర్వకారణం



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం, అవార్డును అందుకోవడం గర్వకారణం. ఏటా నగదు ప్రోత్సాహక బహుమతులతో క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

– మహేష్, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు

ప్రతిభను ప్రోత్సహిస్తాం



ఏడేళ్ల క్రితం వచ్చిన ఒక మంచి ఆలోచన సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్. ఆర్థిక ఇబ్బందుల వల్ల క్రీడాభివృద్ధి ఆగిపోకూడదు. ఏ క్రీడా విభాగంలోనైనా ప్రతిభతో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన క్రీడాకారులకు ఫౌండేషన్ చేయూతనివ్వడం ఆనందంగా ఉంది.

– ముక్కాల ద్వారకానాథ్, ఎస్‌ఎస్‌ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు